



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 84 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 17 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## ఆరోజు అప్రమత్తంగా ఉండి ఉంటే..

# ఓడిపోయేవాడిని కాదు..

- విజిబుల్ పోలీసింగ్- ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానమే ఇప్పుడు అవసరం
- పీపీపీ విధానాన్ని పోలిసింగ్ లో అనుసరించాలి
- నేరాలను అంచనా వేసి వాటిని అరికట్టేందుకు కృషి చేయాలని కోరుతున్నాను
- పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలి
- కూటమి ప్రభుత్వ హయాంలో నేరాలు గణనీయంగా తగ్గాయి
- గంజాయి నియంత్రణకు ఉక్కు పాదంతో అణచివేస్తున్నాం
- నేరాలు చేసేవారికి హెచ్చరిక చేస్తున్నాం
- దర్యాప్తులో పోలీసులు వేగం పెంచండి
- రాజకీయ నేరస్తులకు కొందరు మద్దతు కూడా ఇస్తున్నారు
- మాకు రాష్ట్రమే ముఖ్యం. ప్రజల భద్రతకే మా ప్రాధాన్యత
- శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు
- కానిస్టేబుళ్ల నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ప్రసంగించిన సీఎం



**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ :** యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు మంగళగిరి ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో నిర్వహించిన సభలో నియామకపత్రాలు అందజేసి ప్రసంగించారు. "కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నాలుగేళ్లుగా నిరీక్షించారు. సంబంధిత నోటిఫికేషన్‌పై వేసిన కేసులను పరిష్కరించాం. కేసులు అధిగమించి.. ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది. మిమ్మల్ని చూస్తుంటే శాంతిభద్రతలపై భరోసా వచ్చింది. మా ప్రభుత్వంలో ఉద్యోగాలు వస్తాయి. వేరేవాళ్లు వస్తే.. ఉద్యోగాలు పోతాయి. నా హయాంలో 23 వేలకుపైగా పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశాను. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గత ప్రభుత్వం ఎన్నికల మిగతా .. 2లో..

### జోర్డాన్ రాజుతో

# ప్రధాని మోదీ భేటీ

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చ

జోర్డాన్ రాజు అబ్దుల్లా-2తో మోదీ



**అమ్మాన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం జోర్డాన్ చేరుకున్నారు. దేశ రాజు అబ్దుల్లా-2 ఇబిన్ అల్ హుసేన్‌తో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంతో పాటు మిగతా .. 2లో..

### బీబీసీపై ట్రంప్ దావా..

# రూ.90వేల కోట్లు డిమాండ్..



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చేసిన బీబీసీ చిక్కుల్లో పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ సంస్థపై ట్రంప్ పరువు నష్టం దావా వేశారు. తన ప్రసంగాన్ని సవరించి ప్రజలను తప్పుదారి పట్టించిందని ఆరోపిస్తూ.. 10 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.90వేల కోట్లు) నష్టపరిహారం డిమాండ్ చేశారు. మియామిలోని ఫెడరల్ కోర్టులో 46 పేజీలతో ఈ దావా వేశారు. శాంతియుత నిరసనలకు మిగతా .. 2లో..

### కేంద్రమంత్రులతో

# తెలంగాణ సీఎం రేవంత్ భేటీ



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను మిగతా .. 2లో..

### ఆస్పత్రికి వెళ్తుండగా

# రోడ్డు ప్రమాదం...

## తల్లీ కుమారుడి మృతి



**గండేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో తల్లీకుమారుడు మృతిచెందిన ఘటన కాకినాడ జిల్లాలో చోటుచేసుకుంది. కుమారుడు అనారోగ్యానికి గురవడంతో మెరుగైన వైద్యం కోసం తల్లి, బంధువులు విశాఖపట్నం తీసుకెళ్తుండగా ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన మిగతా .. 2లో..

### వేదికపై రోడ్డు కోసం విన్నపం..

# సభ ముగిసేలోగా మంజూరు

**నిమిషాల్లో రెండు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి పరిపాలనా అనుమతులు**
**రూ. 2 కోట్లు మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**విశ్వం వాయిస్ న్యూస్ :** కానిస్టేబుల్ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమం వేదికగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విన్నపం విన్న నిమిషాల వ్యవధిలో రహదారి మంజూరు చేశారు. కానిస్టేబుల్‌గా నియమితుడైన గిరిజన యువకుడు లాకే బాబూరావు తన సక్సెస్ స్టోరీ వివరించే క్రమంలో తన గ్రామానికి రోడ్డు వేయించమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. బాబూరావు కోరిక మేరకు అతని గ్రామానికి రోడ్డు వేసే బాధ్యతను వేదికపై ఉన్న ఉప ముఖ్యమంత్రివర్యులకు అప్పగించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండలం, దేవరపల్లి పంచాయతీ పరిధిలోని తెనుములబండ గ్రామానికి చెందిన బాబూరావు చెప్పిన వివరాల మేరకుపవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణం రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలు రూపొందించి, అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉపముఖ్యమంత్రివర్యుల ఆదేశాలతో ఆఘమేఘాలపై కదిలిన యంత్రాంగం తెనుములబండ నుంచి ఎలుగురాతిబండ వరకు



2 కిలోమీటర్ల మేర రూ. 2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ పరిపాలన అనుమతులు ఇచ్చారు. వేదిక మీద రోడ్డు గురించి విజ్ఞప్తులు చేయగా సభ ముగిసేలోగా రోడ్డు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

### విశాఖలో మంత్రి నారా లోకేష్

# 78వ రోజు ప్రజాదర్బార్

ప్రజలను కలిసి అర్జీలు స్వీకరణ



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 78వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న మిగతా .. 2లో..

# మేలోనే భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అందంగా సిద్ధం చేస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా మిగతా .. 2లో..



# విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతపై రాజీపడొద్దు..

**పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి**
**వెలగపూడి సచివాలయంలో మంత్రి డాక్టర్ స్వామి సమీక్ష**

**వెలగపూడి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతపై రాజీపడొద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు వెలగపూడి సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి డాక్టర్ స్వామి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సంక్షేమ వసతి గృహాలు, అంబేద్కర్ గురుకులాల మిగతా .. 2లో..




# సర్వే నెంబర్ ఆధారంగా ఆక్వా కల్చర్ రిజిస్ట్రేషన్లు

**రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**మచిలీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** సర్వే నంబరు ఆధారంగా ఆక్వా కల్చర్ రిజిస్ట్రేషన్లు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, ఆక్వా రంగానికి 1200 కోట్ల రూపాయల విద్యుత్ రాయితీ ఇస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్యశాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నియోజకవర్గ కేంద్రమైన పెనమలూరులోని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ వారి కార్యాలయం ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర ఆక్వా కల్చర్ మిగతా .. 2లో..



(మొదటిపేజీ తరువాయి)

# ఓడిపోయేవాడిని కాదు

ముందు నోటిఫికేషన్లు ఇచ్చింది. మేం కానిస్టేబుల్ నియామకాలు పారదర్శకంగా నిర్వహించాం. శాంతి భద్రతలపై ఎప్పుడూ రాజీ పడను. ఒకప్పుడు రాయలసీమలో ముఠాలు ఉండేవి. ముఠా రాజకీయాలతో చంపుకొనేవారు. తీవ్రవాదాన్ని నేను ఎప్పుడూ ఉపేక్షించలేదు. తీవ్రవాదాన్ని అణచివేసినందుకు నాపై క్లైమోర్ మైన్స్‌తో దాడులు చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే రాజకీయ రౌడీలు తయారయ్యారు. పోలీసులు ఎప్పుడూ అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలి. 2019 ఎన్నికల ముందు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నా. ఓ రోజు నిద్రలేవగానే వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని తెలిసింది. నేనూ అలాగే అనుకున్నాను. మధ్యాహ్నం అయ్యేసరికి ఆయన్ను చంపేశారని చెప్పారు. ఆయన గదిలో రక్తపు మరకలు కడిగేశారు. ఈ విషయం సీఐకి తెలిసినా చెప్పలేదు. వివేకానందరెడ్డి ఇంట్లో ఏం జరిగిందో.. ఉన్నతాధికారులకు సీఐ చెప్పలేదు. మరుసటి రోజు నారాసుర రక్తచరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టారు. జనం అంతా నమ్మి.. 2019లో వైకాపాకు ఓట్లు వేశారు. ఆ రోజు అప్రమత్తంగా ఉండి ఉంటే.. ఓడిపోయేవాడిని కాదు. కొత్తగా ఎన్నికైన కానిస్టేబుల్ బాబురావు తమ గ్రామానికి రోడ్డు లేదని సభ వేదికగా నా దృష్టికి తీసుకొచ్చారు. తెనుములబండ నుంచి ఎలుగురాతిబండ మధ్య రహదారి వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన కోరికను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు చెప్పాను. రోడ్డు వేసేందుకు పవన్ రూ.3.90 కోట్లు మంజూరు చేశారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 5,757 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ నెల 22 నుంచి కొత్త కానిస్టేబుళ్లకు 9 నెలల శిక్షణ ప్రారంభం కానుంది. కానిస్టేబుళ్ల స్టైపండ్‌ను ప్రభుత్వం రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచింది.

# ప్రధాని మోదీ భేటీ

పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చర్చించారు. గాజా విషయంలో అబ్దుల్లా-2 చాలా క్రియాశీల పాత్ర పోషించారని మోదీ కొనియాడారు. వాణిజ్యం, ఎరువులు, డిజిటల్ సాంకేతికత సహా పలు రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. అంతకుముందు- అమ్మాన్ విమానాశ్రయంలో మోదీకి జోర్డాన్ ప్రధానమంత్రి జాఫర్ హసన్ సాదర స్వాగతం పలికారు. భారత్-జోర్డాన్ మధ్య దౌత్య సంబంధాలు మొదలై 75 ఏళ్లవుతున్న తరుణంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. భారత ప్రధాని పూర్తిస్థాయిలో ద్వైపాక్షిక పర్యటన కోసం జోర్డాన్‌కు రావడం 37 ఏళ్లలో ఇదే తొలిసారి. జోర్డాన్‌కు మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి భారత్. ద్వైపాక్షిక వాణిజ్య బంధం విలువ 280 కోట్ల డాలర్లుగా ఉంది. భారత్‌కు జోర్డాన్ ఎరువులను ఎక్కువగా సరఫరా చేస్తుంటుంది. ఇక్కడ భారత సంతతి ప్రజలు 17,500 వరకూ ఉంటారు.

# రూ.90వేల కోట్లు డిమాండ్..

పిలుపునిచ్చిన తన ప్రసంగాన్ని రెండుచోట్ల సవరించి ఉద్వేగభరితంగా మార్చారని ట్రంప్ ఆరోపించారు. తన పరువుకు నష్టం కలిగించడంతో పాటు ఫ్లోరిడా చట్టాలను ఉల్లంఘించి అన్యాయమైన వ్యాపార విధానాలు పాటిస్తోందని అందులో వాదించారు. ఈ రెండు ఆరోపణలపై ఒక్కొక్కదానికి 5 బిలియన్ డాలర్ల చొప్పున నష్టపరిహారం డిమాండ్ చేశారు. 2021 జనవరి 6న వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై తన మద్దతుదారులు దాడులు చేసిన సందర్భంగా ట్రంప్ సుమారు గంట పాటు ప్రసంగించారు. దీనిని తన పనోరమ డాక్యుమెంటరీలో బీబీసీ తప్పుగా మార్చి ప్రసారం చేసింది. అందులో 'క్యాపిటల్ హిల్‌కు వెళ్తున్నాం. మీతో పాటు నేనూ అక్కడికి వస్తున్నా. మనం పోరాడదాం. ఘోరంగా పోరాడదాం' అన్నట్లుగా ఉంది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ట్రంప్ రాజకీయ ఒత్తిడి నేపథ్యంలో.. బీబీసీకి ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేయాల్సి వచ్చింది.

# విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతపై రాజీపడొద్దు..

విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రత, సంక్షేమం, నూతన హాస్టళ్ల నిర్మాణం, స్కాలర్‌షిప్పులు తదితర అంశాలపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమంపై ఎక్కడా రాజీపడొద్దు.పేద విద్యార్థుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. పరీక్షల్లో 100% ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి. అన్ని సంక్షేమ హాస్టళ్లు, అంబేద్కర్ గురుకులాల్లో ముస్తాబు కార్యక్రమం అమలు చేయాలి. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో మంచి ఆరోగ్యంతో పాటు వారికి వ్యక్తిగత పరిశుభ్రత అలవాటవుతుంది. విద్యార్థులకు ఈ నెలాఖరులోపు కాస్మోటిక్ కిట్స్ అందజేయాలి. పీఎం అజయ్ కింద నిర్మిస్తున్న నూతన హాస్టళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు.

# సర్వే నెంబర్ ఆధారంగా ఆక్వా కల్చర్ రిజిస్ట్రేషన్లు

అభివృద్ధి అధికార సంస్థ (అప్సడ)పాలకవర్గ మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్సడా పాలకమండలి డైరెక్టర్లుగా దేశం శెట్టి వెంకట లక్ష్మీనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, గుత్తికొండ శ్రీ రాజబాబు, మహమ్మద్ నూరుద్దీన్, విత్తనాల నాగ శ్రీనివాస్, రాచమల్ల మీరయ్య, వంకా కొండ బాబు, వేగేశ్న సాయి మనోహర రాజు, వేగేశ్న సత్యనారాయణ రాజుల చేత రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఆక్వా రంగం రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం అని దేశంలో మన రాష్ట్ర వాటా 29% ఉందన్నారు. ఒకప్పుడు ఆక్వా వ్యాపారం చేయాలంటే ఎటువంటి నిబంధనలు ఉండేవి కావని, నేడు ప్రధానంగా నాణ్యత అంశంపై ఆధారపడి ఉంటుందన్నారు. వ్యవసాయ రంగంలో గానీ, ఆక్వా రంగంలో గాని ఉత్పత్తికి నాణ్యత ఉంటేనే మంచి ధర లభిస్తుందన్నారు. అప్సడా చైర్మన్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పుడు మాట్లాడుతూ ఆక్వారంగానికి నాణ్యత, ట్రేసబులిటీ చాలా ముఖ్యమంటారన్నారు. అందుకు అనుగుణంగానే రైతులు మారాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ తీసుకున్న నిర్ణయాల వలన ఆక్వా రంగంలో చాలా ఆందోళన కలిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కొద్ది రోజులు ఆ సమస్యను ఎలా అధిగమించాలని, ఆక్వా రంగం ఎలా నిలదొక్కుకోవాలని ఆలోచించారన్నారు. ఎన్ని రకాల సమస్యలు వచ్చిన ఆక్వా రంగం సంతోషంగా ఉందంటే అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. ఆక్వారంగానికి ఒక విధానం గాని పద్ధతి గాని లేదని, కోడిగుడ్లకు ఎలా మార్కెటింగ్ చేశారో అదేవిధంగా ఆక్వారంగానికి కూడా ఒక సంస్థను తయారుచేసే ప్రయత్నంలో ఉన్నామన్నారు. ఎక్కడబడితే అక్కడ ఆక్వా చెరువులు త్రవ్వు తున్నారని అక్కడ కాలుష్యం ఉందో లేదో తెలియని పరిస్థితి అన్నారు. ఒక నిర్ణీత కాల వ్యవధి పెట్టుకొని చేపల చెరువులు గాని రొయ్యల చెరువులు గాని ఏర్పాటు చేసుకొని రికార్డు చేయాల్సి ఉంటుందన్నారు. ఇదివరకు రిజిస్ట్రేషన్ చేసేవారు కాదని ఇప్పుడు రిజిస్ట్రేషన్ చాలా ముఖ్యమన్నారు. తాము అధికారంలోకి వచ్చాక చాలా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఇప్పటికీ 49% ఆక్వా రంగం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఆక్వా రంగానికి జలవనరుల శాఖ, విద్యుత్ శాఖ వంటి శాఖలతో సంబంధం ఉంటుందని కేవలం మత్స్యశాఖ సమస్యలైతే పరిష్కరిస్తున్నాము గాని ఇతర శాఖలతో ముడిపడి ఉన్నప్పుడు అందరితో ఒక ప్రత్యేక కమిటీ వేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సర్వే నంబరు ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈనెల 17వ తేదీ బుధవారం నుండి ఆదేశాలు అమల్లోకి వస్తాయన్నారు. అంతేకాకుండా జియో ట్యాగింగ్ కూడా చేస్తున్నామని ఏ సర్వే నెంబర్లు ఎన్ని ఎకరాలు ఏ రైతు రొయ్యల, చేపల సాగు చేస్తున్నారు అనే వివరాలు పూర్తిగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో చాలా సమస్యలు బాధలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆక్వా జోను లేదా ఆక్వాఏతర జోను అనే దానితో సంబంధం లేకుండా ఆక్వారంగాన్ని విడిచిపెట్టకుండా , నష్టం రాకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరికీ 800 కోట్ల రూపాయల నుండి 1200 కోట్ల రూపాయల విద్యుత్ సబ్సిడీ పెంచి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట్రంలోని ఉభయగోదావరి జిల్లాలు, ప్రకాశం, కృష్ణ జిల్లాల్లో నూరు శాతం ఆక్వా రంగం రిజిస్ట్రేషన్ కావాలని ఎక్కడ కాకపోయినా మత్స్యశాఖ కమిషనర్ దృష్టికి గాని కో చైర్మన్ దృష్టికి గాని తీసుకురావాలన్నారు. రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ముందుకు రావాలని మారకపోతే చాలా సమస్యలు వస్తాయన్నారు. కృత్రిమ మేధా (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ద్వారా ఏ చెరువులో ఏ సమస్య ఉంది దాని నియంత్రణ ఎలా చేయాలి అనే పరిస్థితి తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి అధికార సంస్థ (అప్సడా) కో చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఆక్వారంగానికి ట్రేసబులిటీ చాలా ముఖ్యమని, ఆ సమస్య కేవలం మత్స్యశాఖ వలననే పరిష్కారం కాదని రెవెన్యూ క్లియరెన్స్ అవసరం ఉందన్నారు. ఈహెచ్పి జిల్లాలలో ఎక్కువగా ఉందనీ, దీంతో రైతులు నష్టపోతున్నారన్నారు. దానిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చెరువుల్లో కాలుష్యం ఎక్కువ అవుతుందని ఏ విధంగా తగ్గించాలి అనే అంశం పైన జలవనరుల శాఖ మంత్రితో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రేసబులిటీ సమస్యకు సంబంధించి సంబంధిత మంత్రులతో సమావేశం నిర్వహించితే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. విద్యుత్ రాయితీ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేస్తారన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ అప్సడా చైర్మన్గా రాష్ట్ర ముఖ్యమంత్రి, వైస్ చైర్మన్గా మంత్రివర్యులు సారథ్యంలో కోస్తా తీర ప్రాంతాల్లో స్వయం ఉపాధికి ఎంతగానో తోడ్పడుతున్నారన్నారు. తాను కూడా ఆక్వా రైతుగా ఉంటూ వృద్ధి చెందానని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆక్వారంగానికి విద్యుత్ చార్జీలు తగ్గించారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. ఏపీఐఐసి చైర్మన్ రామరాజు మాట్లాడుతూ కోస్తా తీర ప్రాంతంలో ఆక్వా, ఆక్వాయేతర జోన్లని కాకుండా అన్నిటికీ అనుమతులు వచ్చే విధంగా చూడాలన్నారు. అమెరికా టారిఫ్ వలన ఆక్వా రంగం చాలా నష్టపోయిందన్నారు. ఆక్వా రైతులకు ఇబ్బంది కలగకుండా ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి చేసేందుకు అన్ని చర్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకుంటున్నారన్నారు. ఆక్వారంగంలో భూమి యజమానుల అనుమతి సమస్య ఉందని అలా కాకుండా సర్వే నెంబర్లతో అనుమతి ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో మన రాష్ట్ర ఆక్వారంగాన్ని అగ్రగామిగా నిలిపేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్నారని, అంచలంచలుగా 30 లక్షల ఎకరాలకు పెంచుకునేందుకు, మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు, స్థూల ఆదాయం కూడా పెరిగే దిశగా రైతులందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ నవీన్, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, కాకినాడ శాసనసభ్యులు కొండబాబు అదనపు డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల మత్స్యశాఖ అధికారులు సిబ్బంది, పలువురు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం రేవంత్ భేటీ

నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సీఎం సమావేశమయ్యారు. ప్రధాని వద్దని చెప్పినా ఆ అంశాలు లీక్ చేశారు.. కిషన్‌రెడ్డి ఆగ్రహంహైదరాబాద్: ప్రధాని మోదీతో తెలంగాణ భాజపా ఎంపీలతో జరిగిన సమావేశంలోని అంశాలు లీక్ కావడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీటింగ్‌లో జరిగిన విషయాలు బయటకు చెప్పొద్దని ప్రధాని అన్నారని, అయినా ఆ విషయాలు బయటకు వచ్చాయని అసహనం వ్యక్తంచేశారు. ఆ అంశాలు బయటకు చెప్పినవారు ఎవరో చెబితే చర్యలు తీసుకుంటామన్నారు. "సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని ప్రధాని చెప్పారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. దక్షిణ భారత్ నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉప రాష్ట్రపతులు అయ్యారు. భాజపాలో కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి స్థాయి వరకు వెళ్లే అవకాశం ఉంటుంది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

**రైల్వే మంత్రితో కిషన్‌రెడ్డి భేటీ.. రాష్ట్రంలోని ప్రాజెక్టులపై చర్చ**

రైల్వే మంత్రి అశ్వినీ వైష?వ్‌ను కలిసినట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్రంలో 42 రైల్వేస్టేషన్ల పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయడంపై చర్చించామన్నారు. రూ.400 కోట్లతో హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు పొడిగించాల్సిన ఎంఎంటీఎస్ రెండో దశపై మాట్లాడినట్లు తెలిపారు. కొమరవెల్లి మల్లన్న రైల్వేస్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తిచేసి దాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆయన్ను కోరినట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ఓట్ చోరీ ర్యాలీలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి ఖండించారు. రాహుల్ అనైతికంగా మాట్లాడుతున్నారన్నారు. ఏ విషయాలు మాట్లాడాలనే దానిపై ఆయనకు అవగాహన లేదని విమర్శించారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ ఉండటం దురద ృష్టకరమన్నారు.

# రోడ్డు ప్రమాదం...

వివరాల ప్రకారం.. ఆత్రేయపురం మండలం వెలుచూరు గ్రామానికి చెందిన తోర్లపాటి తులసి (40)కి సంజయ్, శశికుమార్ (24) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. శశికుమార్‌కు క్యాన్సర్ వ్యాధి ఉంది. విశాఖపట్నంలోని ఆస్పత్రికి వెళ్లేందుకు తల్లితో పాటు ఇద్దరు కుమారులు, బంధువులు తోర్లపాటి పాపారావు, నాగబత్తుల శ్రీను కారులో బయల్దేరారు. మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో గండేపల్లి శివారుకు వచ్చేసరికి ముందు వెళ్తున్న ట్రాలీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తులసి అక్కడికక్కడే మ ృతిచెందగా.. శశికుమార్‌ను రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మరణించాడు. మిగిలిన ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో వారికి రాజమహేంద్రవరం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగబాబు తెలిపారు.

# 78వ రోజు ప్రజాదర్బార్

వారి నుంచి అర్జీలు స్వీకరించారు. విశాఖపట్నం కంచరపాలెంలోని ఓల్డ్ ఐటీఐలో ట్రైనింగ్ ఆఫీసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన తనకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని లంకిరెడ్డి సతీశ్వరరెడ్డి మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. కోనసీమ జిల్లా ఐ పోలవరం మండలం గుత్తెనదీవిలో తన 20 సెంట్ల భూమిని ఆక్రమించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, విచారించి తగిన న్యాయం చేయాలని గాలి దుర్గమ్మ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం క ష్ణంపాలెం గ్రామ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని బాధితులు మంత్రి లోకేష్‌ను కలిసి విన్నవించారు. 2008లో వీసీఐసీ ఫేజ్-1లో భాగంగా పరిశ్రమల అభివ ృద్ధి కోసం ఏపీఐఐసీ భూసేకరణ చేసి ఏళ్లు గడుస్తున్నప్పటికీ పునరావాసం కల్పించలేదని మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్జరీ డాక్యుమెంట్లతో విశాఖ ఏపీహెచ్ బీ లే అవుట్‌లోని తమ 70వ నెంబర్ ఫ్లాట్ ను ఆక్రమించారని, విచారించి న్యాయం చేయాలని ఎస్.వెంకట లావణ్య కోరారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

# మేలోనే భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం

నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించాలనుకున్నామని.. కానీ ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా ప్రభుత్వం నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరం-విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటుచేయనుంది. గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, జీఎంఆర్ గ్రూప్ సంస్థల చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు ఈ ప్రాజెక్టులో కీలకం కానున్నారు. దీనికి జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్ట్‌గా నామకరణం చేశారు.

# మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానం : రాహుల్

**విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించమే లక్ష్యంగా కేంద్ర ప్రభు త్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం.. ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. "మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు" అని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

**జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ..**

# మెడికల్ కాలేజీలపై లేదు : మంత్రి అనగాని



**రేపల్లె, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్థికంగా వెనకబడిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని తెదేపా కార్యాలయంలో 41 మందికి రూ.86 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఇప్పటివరకు ఈ నియోజక వర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.10 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఏ పేదవాడికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందలేదన్నారు. కోటి సంతకాలంటూ వైకాపా నేతలు నాటకాలు మొదలుపెట్టారని మంత్రి విమర్శించారు. రెండేళ్లలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తి చేయలేదన్నారు. జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ.. మెడికల్ కాలేజీలపై లేదని విమర్శించారు. 2019-24లో రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అన్నిరంగాల్లో అభివ ృద్ధి పథంలో ఉందని చెప్పారు. రానున్న రోజుల్లో విశాఖ ఐటీ హబ్‌గా మారుతుందన్నారు.

# 100 ఎకరాల్లో దివ్య వృక్షాల ప్రాజెక్టు

**తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు**



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తితిదే పరిధిలోని ఆలయాలకు ధ్వజస్తంభాలు, రథాలు తయారు చేసేందుకు 100 ఎకరాల్లో దివ్య వ ృక్షాల ప్రాజెక్టుకు పాలకమండలి ఆమోదం తెలిపినట్లు చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తితిదే పాలక మండలి సమావేశం ముగిసిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హ ృదయాలయంలో సౌకర్యాల కల్పనకు రూ.48 కోట్లు మంజూరు చేస్తున్నాం. తితిదే బోర్డు ఎడ్యుకేషన్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా 31 విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లు, సిబ్బంది నియామకానికి ఆమోదం తెలిపాం. దాతల కాటేజీల నిర్వహణ, నిర్మాణాలపై నూతన విధానం తీసుకురావాలని నిర?యించాం. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ప్లానింగ్ కొరకు ఆర్కిటెక్ట్ నియామకానికి ఆమోద ముద్ర వేశాం. ముంబయి బాంద్రా ప్రాంతంలో రూ.14.40 కోట్లతో శ్రీవారి ఆలయ నిర్మాణానికి నిర?యం తీసుకున్నాం. తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనుల్లో రెండో దశకు రూ.14.10 కోట్లు మంజూరు చేస్తున్నాం. పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఉన్న 2,100 హాస్టల్ సీట్లకు అదనంగా మరో 270 సీట్లు పెంచుతాం. తిరుమలలో ప్రధాన రహదారులు, కూడళ్ల పేర్ల మార్పునకు కమిటీ ఏర్పాటు చేస్తున్నాం. తితిదే అనుబంధ ఆలయాల్లో పనిచేస్తున్న 62 మంది అర్చక, పరిచారిక పోటు కార్మికులు, ప్రసాదం డిస్ట్రిబ్యూటర్ల వేతనాలు పెంచాలని నిర?యించాం" అని బీఆర్ నాయుడు తెలిపారు.

**ఇమ్రాన్‌ను జైలుకి పంపి..**

# ఆసిమ్ మునీర్‌కు సర్వాధికారాలు



**పాక్‌ను ఎండగట్టిన భారత్**

**విశ్వం వాయిస్ న్యూస్ :** ఐరాసలో పాకిస్థాన్ మరోసారి పరువు పోగొట్టుకొంది. ప్రపంచ వేదికపై శాంతి గురించి బహిరంగంగా చర్చ జరుగుతుండగా.. జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించి పాక్ తన కుటిల బుద్ధిని చాటుకుంది. దీనికి భారత్ గట్టిగా బదులిచ్చింది. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను జైలుకి పంపి.. అతడికి విరోధి అయిన ఆసిమ్ మునీర్‌కు సర్వాధికారాలు ఇవ్వడంపై చురకలంటించింది. పాక్ ప్రతినిధి ఆసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. దక్షిణాసియాలో పాక్ శాంతి, స్థిరత్వాన్ని కోరుకుంటుందన్నారు. కానీ, శాంతి ఏకపక్షంగా ఉండకూడదంటూ.. జమ్మూకశ్మీర్ వివాదంపై సమస్య ఇంకా మిగిలిఉందన్నారు. దీనికి న్యాయమైన పరిష్కారం అవసరమన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా నిలిపివేసిందంటూ ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలకు యూఎన్‌లో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ గట్టిగా బదులిచ్చారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లు భారత్‌లో అంతరాగేమని పునరుద్ఘాటించారు. భారత్‌కు, దేశంలోని ప్రజలకు ముప్పు తలపెట్టడం పైనే పాక్ ద ృష్టి ఉంటుందని విమర్శించారు. '65 ఏళ్ల క్రితం విశ్వాసం, సంకల్పం, స్నేహసూర్తితో భారత్ సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సమయంలో మాపై పాక్ మూడు యుద్ధాలు, వేలాది ఉగ్రదాడులకు పాల్పడి ఒప్పందాన్ని ఉల్లంఘించింది. గత నాలుగు దశాబ్దాల్లో పాక్ ఉగ్రవాదుల దాడుల వల్ల పదివేల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు' అని అన్నారు. ఈ సందర్భంగా జమ్మూకశ్మీర్‌లో ఈ ఏడాది జరిగిన పహల్గాం ఉగ్రదాడిని కూడా ప్రస్తావించారు. పాక్ ఉగ్ర చర్యల కారణంగా భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన విషయాన్ని గుర్తుచేశారు. పాక్ ఉగ్రవాదం ఏ రూపంలో వచ్చినా భారత్ దాన్ని శక్తిమంతంగా ఎదుర్కొంటుందన్నారు. దాయాది దేశంలోని ప్రజాస్వామ్యం, రాజకీయ పరిస్థితులపై హరీశ్ విమర్శలు గుప్పించారు. ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను జైలుకి పంపించి.. రక్షణదళాల చీఫ్ ఆసిమ్ మునీర్‌కు సర్వాధికారాలు అప్పగించిన ఘనత ఆ దేశానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం, 17 డిసెంబర్ 2025

3

www.viswamvoice.com


విద్యుత్ పొదుపుపై ప్రజల్లో విస్తృత అవగాహనే లక్ష్యంగా

## ఇంధన పొదుపు.. భవిష్యత్ రక్షణ...

**సూపరింటెండెంట్ ఇంజనీర్ టి.తిలక్ కుమార్ - జాతీయ ఇంధన వారోత్సవాలు- 2025 ఇంధన సంరక్షణ అవగాహన ర్యాలీ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ ఇంధన వారోత్సవాలు - 2025 సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విద్యుత్ పొదుపు వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ కీర్తి చేకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, విద్యుత్‌ను ప్రకృతి వనరుగా కాకుండా అమూల్యమైన సంపదగా భావించినప్పుడే ఇంధన పొదుపు లక్ష్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అవసరం ఉన్న చోట మాత్రమే విద్యుత్ వినియోగించాలని, దుర్వినియోగాన్ని నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విద్యుత్ పొదుపు వల్ల వినియోగదారుల బిల్లులు తగ్గడమే కాకుండా రాష్ట్రంపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదం చేస్తుందని తెలిపారు. విద్యుత్ అవసరం ఉన్నప్పుడు మాత్రమే వినియోగించాలని, అవసరం లేని సమయంలో వినియోగాన్ని నియంత్రించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. డిసెంబర్ 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన వారోత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో



భాగంగా మంగళవారం ఉదయం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం బంగ్లా నుంచి వై జంక్షన్) నుంచి దేవీ చౌక్, రాజమహేంద్రవరం వరకు ఏపీఈపిడీసీఎల్ ఆధ్వర్యంలో ఇంధన సంరక్షణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అధికారులు, విద్యార్థులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ ఉద్దేశాన్ని వివరిస్తూ ఏపీఈపిడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ టి.తిలక్ కుమార్ మాట్లాడుతూ, విద్యుత్ పొదుపు అవసరంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వారోత్సవ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రానున్న 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో సుమారు 30 శాతం విద్యుత్ లోటు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ పొదుపు - రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మదుపు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఆపరేషన్ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నక్కపల్లి శ్యాముల్, రాజమహేంద్రవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీపీబీ నటరాజన్, ఆపరేషన్ రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ నారాయణ అప్పారావు, ఆపరేషన్ నిడదవోలు పర్సనల్ ఆఫీసర్ పి.స్టీఫెన్,సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కె.ఆదినారాయణ మూర్తి,సర్కిల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి కుమార్, స్వచ్ఛంద సంస్థలు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో

## మెలకువ, సమయస్ఫూర్తితో వ్యవహరించాలి

**వార్షిక తనిఖీల్లో భాగంగా రాయవరం పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన డిఎస్పీ రఘువీర్**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే, నేర నిరోధక చర్యలను మరింత బలోపేతం చేయాలని రామచంద్రపురం డిఎస్పీ బి.రఘు వీర్ సూచించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరం పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం డిఎస్పీ రఘువీర్ సందర్శించారు. ఈ సందర్భంగా రాయవరం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పలు రికార్డులను పరిశీలించారు. కేసు డైరీలు, క్రైమ్ రిజిస్టర్, పెండింగ్ కేసుల ఫైళ్ళ వివరాలు తనిఖీ చేసారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, విధి నియామక పట్టికలు, డ్యూటీ రోస్టర్లను పరిశీలించారు. పెండింగ్ దర్యాప్తుల పురోగతి, నిందితుల అరెస్టులు, కోర్టు హాజరు స్థితిగతులను తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన సంఘటనలు, నేర నిరోధక చర్యలు, పహారా బృందాల పనితీరుపై ఎస్సై సురేష్ బాబును ఆరా తీసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే, నేర నిరోధక చర్యలను మరింత బలోపేతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తులను త్వరితగతిన పూర్తి చేసి, నిందితులకు వేగంగా న్యాయస్థానాల్లో శిక్షలు అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో మెలకువగా, సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రతి ఫిర్యాదును సమయానుకూలంగా, న్యాయబద్ధంగా పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రత పాటించాలని, ఫిర్యాదుల దారుల సమస్యల పరిష్కారంలో పారదర్శకత వహించాలన్నారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై దృష్టి సారించి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్సై సురేష్ బాబు కు డిఎస్పీ రఘువీర్ పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట మండపేట రూరల్ సిఐ పి. దొరరాజు హాజరవ్వగా, రాయవరం ఎస్సై డి సురేష్ బాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజంలో శాంతి నెలకొల్పిన

## క్రీస్తు జీవితం సమాజానికి పాఠం

**రాయవరంలో ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు**

**ముఖ్య ప్రసంగీకులుగా హాజరైన ఫాస్టర్ జి.గాబ్రియేల్ సాల్మన్ రాజు**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భౌతిక ఆశీర్వాదాల నిమిత్తం క్రీస్తును అనుసరించక, ఆత్మీయ అభివృద్ధి, సమాజంలో ప్రవర్తించే విధానాలను, విలువలు కలిగిన ప్రవర్తనను నేర్చుకోవ దానికే యేసు క్రీస్తును అనుసరించాలని ప్రముఖ సువార్తికులు గాబ్రియేల్ సాల్మన్ రాజు పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల దళిత యవ్వనస్తులు మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ఐక్య క్రిస్మస్ వేడుకలలో తాడేపల్లిగూడెం కు చెందిన ఫాస్టర్ జి.గాబ్రియేల్ సాల్మన్ రాజు ముఖ్య ప్రసంగీకులుగా పాల్గొన్నారు. తొలుత క్రీస్తు జన్మదినం సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుని, నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రేమ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సువార్త సభలో పాటలు, వాక్యం పఠనం దైవ జనులు శుభాకాంక్షలతో యేసుక్రీస్తు ప్రభువు ను ఆరాధించారు అనంతరం ముఖ్య ప్రసంగీకులుగా హాజరైన సాల్మన్ రాజు సభనుద్దేశించి ప్రసంగిస్తూ కాలాన్ని రెండు భాగాలుగా విభజించిన శఖ పురుషునిగా నిలిచిన ఘనత క్రీస్తుదేనన్నారు. శరీర ఆశలకు లొంగిపోక కామ, క్రోధ,లోభ,మోహ, మద,మత్సరములు అనే అరిషడ్వర్గాలను జయించిన దైవం యేసు క్రీస్తు అని కొనియాడారు. క్రీస్తును పోలి పాపం లేకుండా బ్రతకడానికి ప్రతి ఒక్కరు ప్రయాస పడాలని పిలుపునిచ్చారు. క్రీస్తును అవసరాలు, ఆశీర్వాదాల కొరకు కాక, పాప ప్రాయశ్చిత్తం, నిందలేని జీవితం నేర్చుకోవడానికి క్రీస్తును వెంబడించాలని ఫాస్టర్ జి.గాబ్రియేల్ సాల్మన్ రాజు వివరించారు. అనంతరం నిర్వాహకులు స్వీట్లు పంచి పెట్టి సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రాయవరం గ్రామంలోని దైవ జనులు రామారెడ్డి, సమర్పణ్ రావు, అనిల్ కుమార్, యాకోబు, మహిమానంద రెడ్డి, అనిల్, నాగిరెడ్డి అధిక సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు, యువకులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో ఆదిత్య హవా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల,పీ.జీ కళాశాల,యానిమేషన్ వింగ్ మరియు బిజినెస్ స్కూల్ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా రుచిక బెగ్వాని క్యాంపస్ మొత్తం మీద ప్రథమ శ్రేణిలోనూ, జిల్లాస్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ,కాంస్య పతకాలుతో పాటు, ఉత్తమ వ్యాస రచనకు ప్రథమ బహుమతి పొందింది. ఎయిర్..ఏ-సెక్షన్ కు చెందిన మంచిగంటి షాలిని క్యాంపస్ మొత్తం మీద ద్వితీయ బహుమతి, జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి, ఉత్తమ శ్రేణిలో ద్వితీయ బహుమతి పొందారు.తదుపరి తృతీయ ఎయిర్ కు చెందిన కె.ప్రవీణ్ కుమార్ తృతీయ స్థానం పొందారు. పీ.జీ లెవెల్‌లో ఎం.బి.ఏలో ఎం.వసుంధర మొదటి స్థానం,సిహెచ్ మణికంఠ ద్వితీయ స్థానం, ఎంసీఏలో ఎందుకు. ఎల్.సుప్రజ తృతీయ స్థానం, పాల్గొన్న 96 మందికి ధ్రువ పత్రాలు లభించాయి. సత్య సాయి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బులుసు వెంకటేశ్వర్లు, త్రిమూర్తులు యోగేశ్వర రావు, వీర మూర్తి, సత్యప్రియ తదితరుల చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. వ్యాసరచన పోటీలలో స్టేట్ లెవల్ డిస్ట్రిక్ట్ లెవల్, క్యాంపస్ లెవల్ ప్రైజులు ఓవరాల్ 96 ధ్రువపత్రాలు పొందిన ఆదిత్య విద్యార్థులను చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్ ఎస్కేఎన్ రెహమాన్ ఎం చంద్రశేఖర్ డి రామకృష్ణ లు ఈ సత్యసాయి కాంపిటీషన్లో సహకరించిన డాక్టర్ జీవిఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బిహెచ్‌వి రమాదేవి, బి.విమలలను విజేతలతో పాటు అభినందించారు.

మోరంపూడి ఫ్లై ఓవర్‌పై

## విద్యుత్ కాంతులు

**ఎంపీ పురందేశ్వరి కృషితో సాధ్యం**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చేసిన కృషి ఫలించి మోరంపూడి ఫ్లై ఓవర్ పై విద్యుత్ లైట్లు సమకూరాయి. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి కొలువుదీరాక, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఫ్లై ఓవర్ ప్రారంభించిన సంగతి తెల్సిందే. రాకపోకలు సాగుతున్నప్పటికీ లైట్లు లేకపోవడంతో రాత్రివేళల్లో వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గమనించి పలుసార్లు సంబంధిత అధికారులతో ఎంపీ పురందేశ్వరి మాట్లాడి, త్వరగా లైటింగ్ సదుపాయం కల్పించడానికి చేసిన కృషి ఫలించింది. మోరంపూడి ఫ్లై ఓవర్ విద్యుతు కాంతులలీనుతోంది. పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## ఎల్లవేళలా రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

**అందుబాటులో 540 మెట్రిక్ టన్నుల యూరియా - కరప సొసైటీలో ఎరువులు అమ్మకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పంతం నానాజీ**

**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతన్నకు అండగా ఉంటుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్బికే కేంద్రం వద్ద కరప సొసైటీ అధ్యక్షులు సైనివరకు భవనశంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పంతం నానాజీ సహకారంతో సొసైటీకి నూతనంగా ఎరువులు అమ్మకం లైసెన్స్ పొందారు. ఈ సందర్భంగా రైతులకు ఎమ్మెల్యే పంతం నానాజీ యూరియా కార్డును అందజేసి ఎరువులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కరప మండలంలో రైతులకు ముందుగానే 540 మెట్రిక్ టన్నులు యూరియా



సిద్ధం చేయడం జరిగిందని. సొసైటీలు ,ఆర్ బి కే లు, ప్రైవేటు డీలర్లు వద్ద లభ్యం అవుతుందన్నారు. రైతు పంట అమ్ముకున్న రెండు మూడు రోజుల్లో వారి ఖాతాలో జమ అవుతుందని. గతంలో నెలలు గడిచేవని విమర్శించారు. ప్రతిపక్షాలు రైతన్న అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని లేని కొరతను సృష్టించడం చేతకాని పనిగి వైసిపి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. సాగునీరు సరఫరాకు పూర్తి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ఐ సత్య, భోగి రెడ్డి కొండబాబు, భోగి రెడ్డి గంగాధర్, ఏఎంసీ చైర్మన్ ముద్రగడ రమేష్, ఆత్మ చైర్మన్ శేఖర్, డీజే చైర్మన్ పీజీ సత్యనారాయణ, రెడ్డిపల్లి నారాయణరావు,సొసైటీ చైర్మన్ దూడల నారాయుడు, గంట వీరన్న చౌదరి, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ, అనుకూల రాంబాబు, నల్లే ప్రసన్న కుమార్, మెండు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై ఆటో డ్రైవర్లకు

## కౌన్సిలింగ్ ఇచ్చిన ఏటపాక సిఐ కన్నపరాజు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పరిధిలో సిఐ కన్నపరాజు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రగ్స్ గురించి పూర్తి అవగాహనా కల్పించారు. మండలంలోని ఆటో డ్రైవర్లు ఖాకి చొక్కా వేసుకొని, మద్యం సేవించకుండా ప్రయాణికులను గమ్యస్థానలకు చేర్చాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఐ కన్నపరాజు, ఆటో యూనియన్ నాయకులు శంకర్ మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గ్రామంలో నూతన పంచాయతీ భవనం నిర్మించాలి

**మండల ఎంపీడీవో అధికారికి వినతి పత్రం అందించిన టీడీపీ మండల నాయకులు కణితి మధు**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ నూతన భవనాన్ని నిర్మించాలని ఈరోజు ఎటపాక మండలం ఎంపీడీవోకి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ కణితి మధు. మాట్లాడుతూ, లక్ష్మీపురం పంచాయతీ భవనం చాలా చిన్నదిగా ఉన్నదని లక్ష్మీపురం పంచాయతీ, రావు గోపాలపురం పంచాయతీ ప్రజలు లక్ష్మీపురం సచివాలయ భవనం వద్దకు వారి అవసరాల నిమిత్తం రావడం జరుగుతుందని భవనం ఇరుకుగా ఉండటం వల్ల పంచాయతీల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని నూతన పంచాయతీ భవనం నిర్మించి పంచాయతీ ప్రజలకు ఇబ్బంది కలవకుండా చేయాలని కణతి మధు వినతి పత్రం అందిస్తూ కోరారు, పత్రం అందుకున్న ఎంపీడీవో గారు సంబంధిత పై అధికారులతో మాట్లాడి నూతన భవనం ఏర్పాటుకు సహకరిస్తారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లక్ష్మీపురం నాయకులు, ఉండేటి రమేష్, బోప్పని దిలీప్, వేట్ట్ లక్ష్మయ్య, ఎర్రయ్య.రాజు, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం

**యోగ టీచర్ ఆకుల శ్రీనివాస్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం వారు నిత్యం మంచి మానవత్వంతో ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న వారికి అమలాపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లు గర్భిణీ స్త్రీల కోసం బ్లడ్ అవసరం అని తెలియగానే సోమవారం సాయంత్రం జిమ్ స్టూడెంట్స్‌ని తీసుకువెళ్లి ఏరియా హాస్పిటల్ నందురక్తదానం చేసారు. ఆయుర్వేదం ఫిజియోథెరపీ వైద్యుడు యోగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడు వరకు మా స్వామి వివేకానంద జిమ్,యోగా సేవా సంస్థ ద్వారా 31 వేలకు పైగా రోగులకు ప్లేట్ లెస్ పడిపోయిన వారికి రక్తహీనతతో బాధపడే వారికి యాక్సిడెంట్ కి గురైన వారికి గర్భిణీ స్త్రీలకు,ఏ విధమైన కంప్లైంట్వచ్చినా సరే పేషెంట్ బంధువులు బ్లడ్ అవసరం అని ఫోన్ చేసిన తక్షణమే జిమ్ యోగా స్టూడెంట్స్ ని తీసుకువెళ్లి ఆ రోగులకు బ్లడ్ ఇప్పించి 31 వేల మందికి ఇప్పటివరకు ప్రాణాలు పోసమన్నారు. అదేవిధంగా కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో యాక్సిడెంట్ గురైన సాధనాల దుర్గారావు కి రక్తం అతిగా పోవడంతో బ్లడ్ కోసం యోగా శ్రీనివాస్ ని సంప్రదిస్తే బీ నెగటివ్ బ్లడ్ ఉన్న ఇద్దరిని పంపించి ప్రాణాలు నిలబెట్టామని అని శ్రీనివాస్ అన్నారు.సోమవారం సాయంత్రం రక్తం ఇచ్చిన దాతలు కానిస్టేబుల్, పి టి ఎస్ మణికంఠ,గణేష్,ఆకులు దర్గా,టి గణేష్. ఏలు బండి రమేష్, సంతోష్,చిట్టూరి ప్రవీణ్, పి సురేంద్ర యాదవ్,ఎం దుర్గేష్, వీరు అందరు అమలాపురంలో బ్లడ్ ఇచ్చిన దాతలు అని శ్రీనివాస్ తెలిపారు.కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేషెంట్‌కి ఈ కార్తీక్, ఎం.మధుసూదన్ రావు బ్లడ్ ఇచ్చారన్నారు.

## హిందూ సమ్మేళనానికి ఆహ్వానం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు అమలాపురం చెన్నమల్లేశ్వరా కళా ప్రాంగణంలో పెద్దఎత్తున హిందూసమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనంలో శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామి వారి అనుగ్రహ భాషణంతో బాటు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ రామచంద్ర రాజు ముఖ్య వక్తగా పాల్గొంటారు. వానవాసి కళ్యాణ ఆశ్రమం ప్రాంత నాయకురాలు శపద్మావతి, ముఖ్యఅతిధిగా పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి అడబాల దొరబాబు అధ్యక్షులుగా వుంటారు. హిందూ బందువులు అందరూ ఈ హిందూ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. కార్యక్రమ అనంతరం ప్రసాద వితరణ వున్నది.

తిరుమల తిరుపతి వేద పండితులచే

## విజయదుర్గ పీఠంలో హోమ క్రతువులు

**విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం తదితర పూజలు**

**నేటి నుండి హోమం పూర్ణాహుతి నిర్వహణ - పీఠం అడ్మినిస్ట్రేటర్ వివి బాపిరాజు**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, వెదురుపాక గ్రామంలో గల విజయ దుర్గా పీఠంలో వెంకటేశ్వర స్వామికి పీఠాధిపతి గాడ్ సహస్ర చంద్ర దర్శనం పురస్కరించుకుని ప్రత్యేక హోమక్రతువులు మంగళవారం ప్రారంభమయ్యాయి. పీఠం అడ్మినిస్ట్రేటర్ వివి బాపిరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తిరుమల తిరుపతికి చెందిన వేద పండితులు పాల్గొని విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పీఠంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత విజయ వెంకటేశ్వర స్వామికి అర్చనలు హారతి కార్యక్రమాలు నిర్వహించారు. నెల్లూరు జిల్లా గూడూరు చెందిన శ్రీ సాయి సత్సంగ నిలయం ఆధ్యాత్మిక గురువు కోట సునీల్ కుమార్ ఆధ్వర్యంలో హెూమం నిర్వహించారు. నేటి నుండి హెూమం పూర్ణాహుతి నిర్వహిస్తారని విజయ దుర్గా పీఠం ప్రతినిధి తెలిపారు. ఈ పూజలో విజయ దుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదె భాస్కర్ నారాయణ, సత్య వెంకటకామేశ్వరి దంపతులు బలిజేపల్లి రమ పెద్దపాటి సత్య కనకదుర్గ, బుజ్జి, వీఆర్వో బాబి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ చేయిస్తుంటే..

## టెక్నికల్ కారణాలతో రిజెక్ట్ అవుతున్నాయి..




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గత కొన్ని నెలలుగా ఆధార్ అప్డేట్ చేయించిన తరువాత.. టెక్నికల్ ప్రాబ్లెమ్ వల్ల రిజెక్ట్ అవుతున్నాయి. ఇలా రిజెక్ట్ అవ్వడం ఏదో ఒకరిదరికి అయితే పర్వాలేదు కానీ ఇంచుమించు అప్డేట్ చేయించిన వారిలో చాలా వరకు రిజెక్ట్ అవుతున్నాయి. సమయంతో పాటు డబ్బులు కూడా వృధా అవుతున్నాయని బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు.. మూడు సార్లు డబ్బులు చెలించి అప్డేట్ చేయించుకున్న వారికి కూడా టెక్నికల్ సమస్య వల్ల రిజెక్ట్ అవుతున్నాయి. ప్రతీసారి వందలలో డబ్బులు చెల్లించి.. ఆధార్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ.. అప్డేట్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ అప్డేట్ వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, గృహినులు చాలా ఇబ్బంది ఎదురుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు అవసరమైన చెర్యలు తీసుకుని.. ఆధార్ అప్డేట్ సమస్య వీలైనంత త్వరగా పరిష్కరించాలని బాధితులు కోరుకుంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## నివాళి సరే.. ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఏది బాబూ?

ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి పదకొండు జిల్లాల అంధ్ర రాష్ట్రం 1953లో విడిపోయింది. అక్టోబర్ 1న కర్నూల్ రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయింది. తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు బాధ్యతలు స్వీకరించారు. అయితే ఉమ్మడి మద్రాస్ నుంచి ఆంధ్ర రాష్ట్రం అంత సులువుగా విడిపోలేదు అప్పుడు కేంద్రంలో ప్రధానిగా ఉన్న పండిట్ నెహ్రూ అయితే ఈ విభజన ప్రతిపాదనకు తొలుత అంగీకరించలేదు. ఉమ్మడి మద్రాస్ సీఎం గా ఉన్న రాజాజీ కూడా విభజనకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాలు చేశారు. సరిగ్గా ఆ సమయంలోనే పొట్టి శ్రీరాములు రంగ ప్రవేశం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అమరణ దీక్ష చేపట్టారు. 1952 అక్టోబర్ 19న ప్రారంభించారు అది కాస్తా ఏకంగా 58 రోజుల పాటు ఆయన అలుపెరగని కఠోరమైన దీక్ష చివరికి 1952 డిసెంబర్ 15న ఆత్మ బలిదానం దాకా వెళ్ళింది. అలా ఆయన ఆంధ్రులకు తన బలిదానం ద్వారా ప్రత్యేక రాష్ట్రం తీసుకుని వచ్చిన అమరజీవిగా చరిత్రలో మిగిలారు.

**నివాళి మాత్రమేనా :**

చాలా మంది ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి పొట్టి శ్రీరాములు దీక్ష చేశారు అనుకుంటారు. అది వాస్తవం కాదు, ప్రస్తుతం ఉన్న ఏపీ భౌగోళిక స్వరూపంతో కూడిన ఆంధ్ర రాష్ట్రం కోసమే ఆయన అమరుడు అయ్యారు. ఆ తరువాత 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి మూడేళ్ళ పాటు కర్నూల్ రాజధానిగా కొనసాగింది. ఆ మీదట నాటి హైదరాబాద్ స్టేట్ తో కలసి ఉమ్మడి ఏపీగా 1956 నవంబర్ 1న అవతరించింది. ఆనాటి నుంచి ఆంధ్రులు రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ప్రతీ ఏటా నవంబర్ 1న జరుపుకుంటారు. అయితే 2014లో తిరిగి విభజన జరిగి ఏపీ మళ్ళీ విడిపోయాక నాటి నుంచి ఆంధ్ర రాష్ట్ర అవతరణ అయితే ఏపీలో జరగడం లేదు. 2014లో తొలి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీడీపీ నవంబర్ 1 ని పూర్తిగా మరచిపోయింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక నవంబర్ 1ని అవతరణ దినోత్సవం చేసింది కానీ 2024 నుంచి మళ్ళీ ఆంధ్రులకు అవతరణ దినోత్సవం అన్నది లేకుండా పోయింది.

**ఏదో ఒక డేట్ :**

ఏపీ ఉమ్మడి మద్రాస్ నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది అక్టోబర్ 1న. అలా అనుకుంటే ఆ డేట్ నే ఆంధ్ర రాష్ట్ర అవతరణ గా భావించి నిర్వహించవచ్చు. అలా కాదు అనుకుంటే ఎప్పటి నుంచో ఆనవాయితీగా వస్తున్న నవంబర్ 1ని కూడా ఎంచుకుని ఆ రోజుని కూడా ఆంధ్ర రాష్ట్రం పుట్టిన రోజుగా చేయవచ్చు. కానీ ఈ రెండు డేట్లను కూడా పక్కన పెట్టడమే కాదు అసలు అవతరణ దినోత్సవాలు లేవు అన్నట్లుగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆంధ్రాభిమానులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది.

**అమరజీవి కోరుకున్నది :**

ఏపీ సమగ్ర అభివృద్ధిని అమరజీవి బలంగా కోరుకున్నారు. అంతే కాదు అన్ని ప్రాంతాలు ప్రగతితో వికసించాలని ఆయన ఆశించారు. ఉమ్మడి మద్రాస్ లో మద్రాసీలుగా ద్వితీయ శ్రేణి పౌరులుగా చూసిన చిన్న చూపే ఆంధ్రులలో పౌరుషాన్ని రగిలించింది. అందుకే ఆయన ఏకంగా ప్రాణ త్యాగమే చేశారు. టంగుటూరి ప్రకాశం వంటి వారు నాటి మద్రాస్ పాలకుల అహంకారానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఇలా ఆంధ్ర జాతికి నవ నిర్మాతలుగా ఉన్న వారి



ఆశయాలను నెరవేర్చడమే ప్రస్తుతం పాలకుల కర్తవ్యం. ఇప్పటికైనా మించిపోయినది లేదు, ఏపీకి అవతరణ దినోత్సవం అన్నది కూటమి ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించి ఏటా ఒక గొప్ప పండుగగా చేయాలి. ఆ మహనీయుల ఆశయాలను నెరవేరుస్తామని ప్రతిన పూనాలి.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

## ఐక్యతగా ఎ.పి ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

### జిల్లాల్లో అసోసియేషన్‌లకు భవనానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎపి ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐక్యతగా ముందుకువెళుతుందని అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిహెచ్‌వి మధు, ఛైర్మన్ ఎన్‌వివిఎస్ ప్రసాద్, అధ్యక్షులు వీరేంద్రకుమార్, విశాఖ సంఘ అధ్యక్షులు బాబ్జి, తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లు బాబిలు పేర్కొన్నారు. స్థానిక ఎల్ఐసి ప్రధాన కార్యాలయం ఎదురుగా గల శ్రీరస్తు గ్రాండ్ ఫంక్షన్ హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌరవ అధ్యక్షులు మధు, అధ్యక్షులు వీరేంద్రకుమార్‌లు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమం, సేవా కార్యక్రమాలు లక్ష్యంగానే అసోసియేషన్ నడుస్తుందన్నారు. సభ్యులలో ఏర్పడిన కొంత మనస్పర్ధలు కారణంగా గత రెండేళ్ళగా అసియేషన్ రెన్యువల్ కాలేదన్నారు. అయినప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలను ఎక్కడ ఆపకుండా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో రెండు వర్గాల మధ్య ఐక్యతను తీసుకురావడం జరిగిందన్నారు. అసోసియేషన్ సభ్యులంతా ఏకతాటిపైకి రావడంతో అసోసియేషన్ రెన్యువల్ పూర్తి అయ్యిందన్నారు. సంఘం ఐక్యతతో ముందుకు సాగినపుడే మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సాధించుకోగలుగుతామన్నారు.ప్రస్తుతం రెండు వర్గాలలోని వారితో కార్యవర్గం నడుస్తుందన్నారు. రాష్ట్ర అసోసియేషన్‌లో 70వేల మంది సభ్యులు ఉన్నారని వెల్లడిరచారు. అసోసియేషన్‌లో సభ్యత్వం లేకుండా మరో 5వేల మంది ఫొటో, వీడియోగ్రాఫర్లు రాష్ట్రంలో పనిచేస్తున్నారన్నారు. జిల్లాల్లో అసోసియేషన్‌లకు కార్యాలయాలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని కోరారు. అలాగే ఫొటోగ్రాఫర్‌లను స్కిల్ డెవలప్‌మెంట్ పరిధిలోకి తీసుకువచ్చి వారి వృత్తి నైపుణ్యం మెరుగు పర్చుకోవడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వచ్చే నెల 3,4,5 తేదీలలో వైజాగ్ కన్వెన్షన్ హాలులో వైజాగ్ ఫొటోట్రేడ్ షో జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విశాఖ అధ్యక్షులు బాబ్జి తెలియజేశారు. విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరిబాబు, వివిధ జిల్లాలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### బొడ్డుకు జిల్లా పదవి ఇవ్వడంతో

## టిడిపి శ్రేణులలో ఆనందోత్సాహం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రుడా ఛైర్మన్‌గా పదవి నిర్వహిస్తున్న బొడ్డు వెంకటరమణ చౌదరికి తూర్పుగోదావరి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడిగా పదవిని ఇవ్వడంపై పురుషోత్తపట్నం తేదేపా శ్రేణులు కేకు కటింగ్ చేసి స్వీట్స్ పంచి టపాసులు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. పార్టీని నమ్ముకుని సౌమ్యుడుగా వెంకటరమణ చౌదరి పార్టీ శ్రేణులతో కలిసి పార్టీని ముందుకు నడిపించడం సంతోషదయకమని టిడిపి నాయకులు మండ రాంబాబు, షేక్ మీరా షరీఫ్, చెరుకూరి చిన వీర్రాజు, యలమాటి వెంకటరమణ,మండ వెంకటేశ్వ రరావు, గారపాటి వెంకట్రావు, నల్లూరి హరిబాబు, గూడపాటి వెంకటేశ్వరరావు, యనమదల కిట్టు, వేములపల్లి గంగరాజు, వేములపల్లి శ్రీను అన్నారు.

### దళితుల భూమి ఆక్రమణకు వ్యతిరేకంగా

## తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

### పేదల భూమిని తక్షణమే వారికి అప్పగించాలని వినతి, డిమాండ్



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన దళిత పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని స్థానిక గుత్తుల సత్యనారాయణ కుమారులు నాగరాజు, దుర్గారావులు ఆక్రమించుకొని, దౌర్జన్యంగా అనుభవిస్తుండటంపై కేవీపీఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాధితులు మరియు గ్రామస్తులు అల్లవరం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. వినతిపత్రం కూడా అందించడం జరిగింది. అల్లవరం మండలం, కొమరగిరి పట్నం లో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన 12మంది దళిత కుటుంబాలకు ప్రభుత్వం సుమారు 50 సంవత్సరాల 'డి-ఫామ్' భూమిని ఒక్కో కుటుంబానికి 94 సెంట్లు చొప్పున మంజూరు చేసింది. కుటుంబ సమస్యలు మరియు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొంతకాలం సాగుకు దూరంగా ఉండటాన్ని ఆసరాగా తీసుకుని, అదే గ్రామానికి చెందిన గుత్తుల సత్యనారాయణ కుమారులు గుత్తుల నాగరాజు, గుత్తుల దుర్గారావు అను వ్యక్తులు దౌర్జన్యంగా ఆ భూమిని ఆక్రమించుకున్నారు.

**దౌర్జన్యం, బెదిరింపులు :**

ఈ భూమి తమదే అని ప్రశ్నించగా, ఆక్రమణదారులు తప్పుడు లీజు పత్రాలు సృష్టించి బెదిరింపులకు పాల్పడుతున్నారు. తాజాగా, గత రాత్రి (డిసెంబర్ 15, 2025, సోమవారం), జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన మరుసటి రోజునే, గుత్తుల నాగరాజు మరియు దుర్గారావు మరికొందరితో కలిసి తమ స్థలంలోకి చొరబడి, జీడీ చెట్లను ధ్వంసం చేస్తూ, ఇసుక తవ్వకాలు జరిపి చెరువు గుంతలు చేశారని బాధితులు ఆరోపించారు. దీనిని ప్రశ్నించిన బాధితుల పై వారు దాడికి యత్నించడమే కాక, చంపేస్తామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దళితులైన పేదలకి ప్రభుత్వం ఇచ్చిన భూమిని అక్రమంగా ఆక్రమించుకొని, దౌర్జన్యానికి పాల్పడిన గుత్తుల నాగరాజు మరియు గుత్తుల దుర్గారావులపై తక్షణమే చట్టపరమైన (క్రిమినల్ కేసు) చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆక్రమణదారుల నుండి వెంటనే భూమిని అసలైన హక్కుదారులు అయిన కుటుంబాల కు అప్పగించాలని డిమాండ్ చేశారు.

**తప్పుడు పత్రాల రద్దు చేయాలి :**

ఆక్రమణదారులు సృష్టించిన తప్పుడు లీజు పత్రాలను రెవెన్యూ రికార్డుల నుండి వెంటనే రద్దు చేయాలిని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పేదల భూములను బలవంతులు ఆక్రమించుకుంటే సహించేది లేదని, అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దళితుల భూములు దళితులకు ఇప్పించాలని సంఘం ఆధ్వర్యంలో నిన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించామని దళితుల భూములు ఆక్రమించుకున్న గుత్తుల నాగరాజు దుర్గారావు రాత్రికి రాత్రి ఆ భూమిలో ఉన్న జీడీ మామిడి చెట్లను అక్రమంగా తొలగిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లో అక్రమంగా భూములలో కి చొరబడి జీడి మామిడి తోటలు ధ్వంశం చేస్తున్నందుకుగాను ప్రశ్నించినందుకు గాను చంపేస్తానని బెదిరించినందుకు గుత్తుల నాగరాజు దుర్గారావులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ ఇవ్వడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బాధితు కుటుంబాలు చింత వీరప్రసాద్, ఎలమంచిలి రమేష్,కుంచే రమేష్,కుంచె సురేష్ సత్యనారాయణ, గెడ్డం వుల్లూరి శేఖర్,గెడ్డం రవికుమార్,కూసుమె మణిరత్నం, పరమట సురేష్ బిరుదు గంటి రామారావు, పులుసుగండి రఘురామ్, విపర్తి సురేష్, పల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు

## జీవో 36 అమలు కోరుతూ సహకార ఉద్యోగుల ధర్నా

### 2019 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్

### 22న డిసిసిబి బ్యాంకువద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు జిల్లా సహకార కార్యాలయం వద్ద ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో జీవో నెంబర్ 36 తక్షణ అమలు కోరుతూ ధర్నా నిర్వహించి, డిసిఓ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సహకార ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే.ఆదినారాయణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ 2019 పేరివిజన్ తక్షణం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు గ్రాడ్యుటీ చెల్లించాలని, 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయసు జీవోను అన్ని సహకార సంస్థల్లో అమలుచేయాలని, 2019లో చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాలతో వేతన ఒప్పందం జరిగి అనేక సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయకుండా ఉద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. 2019లో విడుదల చేసిన జీవో నెంబర్ 36 ప్రకారం హెచ్ఆర్ పాలసీ అమలు చేసేంతవరకు సహకార ఉద్యోగులు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నెల 22న డిసిసిబి బ్యాంకువద్ద జిల్లా ధర్నాను జయప్రదం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, సహకార ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరసరాజు, జిల్లా కోశాధికారి జి.అప్పలరాజు, అగ్రహారం రెడ్డి, చంటిబాబు, కోలంకి రాము, డి.సుబ్బారావు, గోవిందరెడ్డి, చిట్టియ్య, వొమ్మంగి గణేష్ తదితర సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

### బీసీటీ నుంచి పలువురికి రూ. 50 వేలు ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తమను, తమ పార్టీని నమ్ముకుని ఉన్న ప్రతి కార్యకర్తకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) భరోసా ఇచ్చారు. విద్య నిమిత్తం, కుటుంబ అవసరాల కోసం, వైద్యం నిమిత్తం ఇలా ఐదుగురికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు (బీసీటీ) తరపున తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో సుమారు రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అవసరాలను తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్తించిన వారికి ప్రతి 15 రోజులకు ఒకసారి ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం చేయడం జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే కార్యకర్తలు, నాయకులు నడిపే పార్టీ అని, ఈ పార్టీ కార్యకర్తల పార్టీ అని అన్నారు. అందుకే నాయకులు, కార్యకర్తలు గుర్తించి తమ వద్దకు పంపిన వారికి ఇలా ఆర్థిక సహకారం అందిస్తూ వారికి గౌరవం దక్కేలా చూస్తున్నామన్నారు. ఈ నియోజకవర్గంలో రాజకీయపరంగా అనేకమైన అవకాశం ఉన్న పదవులన్నీ కూడా కష్టపడిన నాయకులు, కార్యకర్తలు ఇవ్వడం జరుగుతోందన్నారు. సమాజానికి హామీ కలిగించే విధంగా ప్రవర్తించే వారి పట్ల తమ... ఇతరుల పార్టీ అని తేడా లేకుండా తాను తీసుకుంటున్న కఠినమైన నిర్ణయాలు కొందరిని బాధిస్తున్నాయన్నారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ల పట్ల ఉక్కుపాదంతో నడుస్తుండడంతో మొహమాటం లేకుండా తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికి బాధకలిగిస్తున్నాయన్నారు. ఈ విషయంలో తన స్వార్థం కానీ, రాజకీయ కక్ష సాధింపులు లేవని స్పష్టం చేశారు. కేవలం నగరంలో మహిళలు, వ్యాపారవేత్తలు, ప్రజలని దృష్టిలో పెట్టుకొని ఈ విధంగా వ్యవహరించడం జరుగుతోందన్నారు. ఈ రోజున కాస్తంత అనుమానం ఉన్న వాళ్ళందరూ కూడా గుర్తుంచుకోండి... ఒక్క రెండు మూడు సంవత్సరాలు ఆగిన తర్వాత నగరం ఎంత బాగుంటుందో చూడాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలను కోరారు. ప్రస్తుతం తాను తీసుకుంటున్న కఠిన నిర్ణయాలతో కాస్త ఇబ్బంది కలిగిన నగరం బాగుకోసం కొన్ని రోజులు ఓపిగ్గా ఉండాలని అన్ని రాజకీయ పార్టీలను, ప్రజలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పత్రికల ఎంపానెల్‌మెంట్ అడ్డంకిని తొలగించాలి

**సర్క్యులేషన్ సాకుతో గొంతు నొక్కే అక్రిడేషన్ కుట్రను నిలిపివేయాలి - స్మాల్ సర్క్యులేషన్ పత్రికలపై ఐ&పీఆర్ అధికారుల నియంతృత్వం**

**-"ప్రజాస్వామ్యానికి ఊపిరి పీల్చే చిన్న పత్రికలపై దాడి" - జర్నలిస్టు డెమోక్రటిక్ రైట్స్ ఫోరం (జె డి ఆర్ ఎఫ్)**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మీడియాను ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా చెప్పుకునే ఈ దేశంలో, అదే నాలుగో స్థంభాన్ని మూగబోయేలా చేసే పరిస్థితులు ఎవరు సృష్టిస్తున్నారు? ప్రభుత్వమా?లేక చట్టబద్ధత లేని, రాజ్యాంగ వ్యతిరేక నిబంధనలను స్వయంగా తయారు చేసుకున్న సమాచార & ప్రజా సంబంధాల శాఖ (ఐ అండ్ పి ఆర్)లోని కొందరు అధికారులునా? స్మాల్ సర్క్యులేషన్ కలిగిన పత్రికలకు ఎంపానెల్‌మెంట్ లేకపోతే స్టేట్ అక్రిడేషన్ ఇవ్వకూడదనే అప్రకటిత నిబంధన చట్ట విరుద్ధం, రాజ్యాంగ వ్యతిరేకం, ప్రెస్ స్వేచ్ఛపై దాడి అని జర్నలిస్టు డెమోక్రటిక్ రైట్స్ ఫోరం (జె డి ఆర్ ఎఫ్) తీవ్రంగా ఖండిస్తోంది. లీగల్ పాయింట్ - స్పష్టమైన నిజం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం పత్రికా స్వేచ్ఛ ఒక మౌలిక హక్కు. ఆర్.టి.ఐ చట్టం, ప్రెస్ ఫ్రీడమ్ మార్గదర్శకాలు, కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ఎక్కడా "ఎంపానెల్‌మెంట్ లేకుంటే అక్రిడేషన్ ఇవ్వకూడదు" అనే నిబంధన లేదు. ఏ జీవోలోనూ లేదు. ఏ నోటిఫికేషన్‌లోనూ లేదు. ఏ కేంద్ర మార్గదర్శకాలలోనూ లేదు. అయితే ం చట్టబద్ధత లేని నిబంధనను అమలు చేస్తూ వందలాది చిన్న పత్రికలను, వేలాది జర్నలిస్టులను ఉపాధి, గుర్తింపు, స్వేచ్ఛ నుంచి దూరం చేయడం అంటే చట్టాన్ని మీరే తయారు చేసుకున్నట్లే, రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లే, న్యాయస్థానాల ముందు నిలబడాల్సిన పరిస్థితిని స్వయంగా తెచ్చుకున్నట్లే.

**ఎంపానెల్‌మెంట్ :**

అక్రిడేషన్ ప్రభుత్వ ప్రకటనల కోసం ఎంపానెల్‌మెంట్ అవసరం కావచ్చు. కానీ అక్రిడేషన్‌కు ఎంపానెల్‌మెంట్ షరతు పెట్టడం పూర్తిగా అక్రమం. గతంలో ఎప్పుడూ అమల్లో లేని ఈ నిబంధనను ఇప్పుడు అకస్మాత్తుగా అమలు చేయడం ద్వారా చిన్న పత్రికలను తొక్కేస్తున్నారు. గ్రామీణ, పట్టణ స్థాయిలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే, జర్నలిస్టుల నోరు మూసేయాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్య సమాచార వ్యవస్థను బలహీనపరుస్తున్నారు. "చిన్న పత్రికలే ప్రజాస్వామ్యానికి పునాది" గ్రామాలు, మున్సిపాలిటీలు, జిల్లాల స్థాయిలో దినపత్రికలు, వారపత్రికలు, పక్షపత్రికలు, మాసపత్రికలుగా ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తున్నవి స్మాల్ సర్క్యులేషన్ పత్రికలే. ఏళ్ల తరబడి స్టేట్ అక్రిడేషన్‌తో ప్రభుత్వ కార్యక్రమాలను కవర్ చేసిన పత్రికలను "ఎంపానెల్ లేదు" అనే ఒక్క కారణంతో అక్రిడేషన్‌కు దూరం చేయడం మీడియా వ్యవస్థకు ప్రమాదకర సంకేతమని జెడిఆర్‌ఎఫ్ హెచ్చరిస్తోంది.

**ప్రధాన డిమాండ్లు :**

స్మాల్ సర్క్యులేషన్ పత్రికలకు ఎంపానెల్‌మెంట్‌తో సంబంధం లేకుండా స్టేట్ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి.

గతంలో స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అక్రిడేషన్ కలిగిన పత్రికలను ప్రత్యేకంగా పునఃపరిశీలించాలి. పత్రికల అనుభవం, విశ్వసనీయత, గత కథనాల ఆధారంగా అక్రిడేషన్ ఇవ్వాలి. ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడేషన్ షరతుగా వెంటనే తొలగించాలి. సర్కులేషన్ ఆధారంగా ప్రతి జిల్లాకు కనీసం రెండు అక్రిడేషన్లు మంజూరు చేయాలి. ఎంపానెల్‌మెంట్, పబ్లికేషన్ సెంటర్‌తో సంబంధం లేకుండా ఎడిటర్లందరికీ స్టేట్ అక్రిడేషన్ ఇవ్వాలి.

**ఉద్యమం ఆగదు:**

ఇప్పటికే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి, డైరెక్టర్‌లను ఎన్‌ఎఆర్‌ఎ, జెడిఆర్‌ఎఫ్ సంఘాలు పలుమార్లు కలిసి డిమాండ్లు ఉంచాయి. ప్రతి జిల్లాకు రెండు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి. ఉమ్మడి జిల్లాల్లో కొంతమేర సడలింపులు ఇచ్చినప్పటికీ ంఇది పూర్తి పరిష్కారం కాదు. స్టేట్ స్థాయిలో అక్రిడేషన్ మంజూరు అయ్యే వరకు ఈ ఉద్యమం ఆగదని రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందనీ జెడిఆర్‌ఎఫ్ స్పష్టం చేస్తోంది.

ఉద్యమ పిలుపు - జర్నలిస్టులారా మేల్కొనండి!

ఇది ఒక సంఘం సమస్య కాదు. ఇది ఒక పత్రిక సమస్య కాదు. ఇది ప్రతి జర్నలిస్టు హక్కు. ఇది ప్రెస్ స్వేచ్ఛ ప్రశ్న. ఇది ప్రజాస్వామ్య రక్షణ ఉద్యమం. స్మాల్ సర్క్యులేషన్ పత్రికల గొంతు నొక్కితే - ప్రజల గొంతు నొక్కినట్టే!

తరలిరండి! !ఏకమవుదాం!!

హక్కుల కోసం పోరాడుదాం!!!

న్యాయం జరిగే వరకు జె డి ఆర్ ఎఫ్ ఉద్యమం ఆగదు అని అన్నారు.



### మండపల్లి గ్రామంలో వేంచేసియున్న

# శ్రీ మందేశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి సమావేశం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసిమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన ధర్మ కర్తలి మండలి సమావేశం సోమవారం విజయనగరం కోట నందు దేవస్థానం ఫౌండర్ ఫ్యామిలీ మెంబరు, చైర్మన్ పూసపాటి అశోక గజపతి రాజు అధ్యక్షణ జరిగినది. ఈ సమావేశంలో ఆలయ నిర్వహణ, పూజా విధానాలు, భక్తుల సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర విషయములను ఆలయ కార్య నిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు వారికి వివరించియున్నారు. ఆలయంలో జరిగే పూజా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసి, మాస్టర్ ప్లాన్, పారిశుధ్య నిర్వహణ, భక్తుల సౌకర్యాలపై సూచనలను చేసియున్నారు. దేవాలయ ధర్మకర్తలు అందరూ సమిష్టిగా ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు సహకరించవలసినదిగా సూచించియున్నారు. తదుపరి దేవస్థానం నందు శాశ్వత అన్నప్రసాదశాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ధర్మకర్తలు మరియు కార్యనిర్వహణాధికారి వారు వినతి పత్రమును చైర్మన్ వారికి సమర్పించియున్నారు. ఈ ధర్మకర్తల మండలి సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, దంగేటి సాయి నాగ భూషణం, నేరెడుమిల్లి మహాలక్ష్మి, గవర వీర వెంకట సత్యనారాయణ, చిలకమర్తి అనంత లక్ష్మి సావిత్రి, దేవపాటి వెంకటేశ్వర రావు, కొత్తపల్లి నాగ శిరోమణి, తణుకు వీరభద్రరావు, కముజు స్వప్న, అయలూరి శ్రీరామమూర్తి, దేవస్థానం సిబ్బంది పాల్గొనియున్నారు అని దారపురెడ్డి సురేష్ బాబు,సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి వారు తెలియజేశారు.

### మందపల్లి వాడపల్లి ట్రస్టీలను సన్మానించిన

# కొత్తపేట బ్రాహ్మణ మహిళా మండలి సభ్యులు




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మందపల్లి వాడపల్లి ట్రస్టీలను సన్మానించిన కొత్తపేట బ్రాహ్మణ మహిళా మండలి సభ్యులు వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సాధికార సమితి కన్వీనర్ చిలకమర్తి శ్రీనివాస్ ఇంటికి విచ్చేసిన వాడపల్లి దేవస్థానం నూతన ట్రస్ట్ సభ్యురాలు పెండ్యాల భవాని మందపల్లి దేవస్థానం ట్రస్ట్ సభ్యురాలు చిలకమర్తి అనంతలక్ష్మి సావిత్రి శ్రీనివాస్ ఇంటికి వచ్చి ఆవిడకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారిరువురిని కొత్తపేట గాయత్రి మహిళా సంఘు అధ్యక్షురాలు కొంపెల్ల పద్మ వేమవరపు జయ లక్ష్మి కడియాల కుమారి చిర్రావూరి పార్వతి కందుకూరి శారద ఇరగవరపు సుధా మరియు పోచిరాజు భాస్కరం తదితరులు పూలమాల దుశ్సాలువ తో సత్కరించారు.

### 5 నుండి 17 సంవత్సరాల మధ్య వయస్సు గల

# విద్యార్థుల ఆధార్‌కార్డులకు బయోమెట్రిక్ తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆధార్ అప్డేట్, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని అన్ని విద్యాసంస్థలలో చదువు తున్న 5 నుండి 17 సంవ త్సరాల మధ్య వయస్సు గల విద్యార్థుల ఆధార్ కార్డులకు తప్పని సరిగా బయోమెట్రిక్ అప్డేషన్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా పిలుపు నిచ్చారు. ఆధార్ జారీ సంస్థ నిబంధనల ప్రకారం పిల్లలకు 5 సంవత్స రాలు, 17 సంవత్సరాల వయస్సులో రెండు సార్లు బయోమెట్రిక్ అప్డేట్ ఫోటో, వేలిముద్రలు, ఐరిస్ చేయడం తప్పని సరి అన్నారు. యూనిక్ ఐడెంటిఫికే షన్ అథార్టీ ఆఫ్ ఇండియా ఇటీవల ప్రకటించిన మార్పుల ప్రకారం 5 నుండి 17 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ పై నిర్దేశించిన ఛార్జీలు ఒక సంవత్సరం పాటు మినహాయించబడ్డాయన్నారు. దీని ద్వారా కోట్లాది విద్యార్థులకు లాభం చేకూరనుం దని కేంద్ర ప్రభుత్వం వెల్లడిం చిందన్నారు. విద్యార్థుల స్కూల్ అడ్మిషన్‌లు, స్కాలర్‌షిప్‌లు, పోటీ పరీక్షల నమోదు, వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకాలు సునాయాసంగా పొందడానికి ఆధార్‌లో తాజా బయోమెట్రిక్ వివరాలు ఉండటం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు .5 సంవ త్సరాల కంటే తక్కువ వయస్సులో పిల్లలకు బాల ఆధార్ జారీ చేసినప్పుడు కేవలం ఫోటో, ఇతర డెమోగ్రఫిక్ వివరాలు మాత్రమే నమోదు చేస్తారని ఆ దశలో వేలిముద్రలు, ఐరిస్ డేటా తీసుకోరన్నారు పిల్లలు 5 సంవత్సరాల వయస్సు పూర్తిచేసిన తరువాత తప్పనిసరిగా మొదటి మాండేటరీ బయో మెట్రిక్ అప్డేట్ చేయాలని ఆయన సూచించారు 15 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు రెండవ మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ చేయాలన్నారు ఈ రెండు బయోమెట్రిక్ అప్డేట్‌లు 5-7 సంవత్స రాలు, 15-17 సంవత్సరాల మధ్య పూర్తి చేస్తే ఉచితంగా చేయించుకోవచ్చునని,పెండింగ్ లో ఉన్నవారు అప్డేషన్ చేయిం చుకోవచ్చునని అధికారిక మార్గదర్శకాలు సూచిస్తున్నాయన్నారు. ఈ నేప థ్యంలో జిల్లా పరిధిలోని ప్రభుత్వ, అనుబంధ, అంగీకృత ప్రైవేట్ పాఠశాలల ప్రధానాధ్యాపకులు, నిర్వహణలు తమ తమ స్కూల్‌లలో చదువుతున్న 5-17 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులకు కూడా ఆధార్ బయో మెట్రిక్స్ తప్పని సరిగా నవీకరించబడేలా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని దగ్గరలోని ఆధార్ నమోదు,అప్డేట్ కేంద్రాలను ఈనెల 16 నుండి 20 వరకు మొదటి దపాగా రెండో దఫాగా ఈనెల 22 నుంచి 24 వరకు ఆయా పాఠశాలల్లో క్యాం పులు నిర్వహించి మొత్తం 8 రోజులలో జిల్లా వ్యాప్తంగా గణాంకాలు సూచిస్తున్న 27, 472 మంది కి ఆధార్ అప్డేషన్ సుమారు 90 కిట్లతో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ యొక్క అవకాశాన్ని విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు స్కూల్ ద్వారా నిర్వహించే ప్రత్యేక క్యాంపుల సేవలను తప్పనిసరిగా ప్రస్తుత భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వినియోగించు కోవాలన్నారు. అదనపు పత్రాలు అవసరం లేదని విద్యార్థులందరూ ఈ సౌకర్యాన్ని సకాలంలో వినియోగించుకొని, భవిష్యత్‌లో స్కాలర్ షిప్‌లు, పరీక్షల నమోదు, శాసనబద్ధ పథకాల లబ్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుగానే ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ప్రజా దర్బార్‌కు వెల్లువెత్తిన అర్జీదారులు

## మంత్రి సుభాష్ ప్రజా దర్బార్ రెండో రోజు 950 అర్జీలు
## మీ కష్టం..సమస్య నాది.. అండగా ఉంటా..
## అర్జీదారులకు భరోసా ఇచ్చిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమ, మంగళవారాల్లో నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది. రామచంద్రపురం నియోజవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలుతో మంత్రి క్యాంపు కార్యాలయం కిటకిటలాడింది. గత సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కు 800 అర్జీలు రాగా, మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు 950 వరకూ అర్జీలు అందాయి. మంత్రి సుభాష్ తో పాటు, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, బిజెపి నాయకులు దూడల శంకర్ నారాయణ, కె గంగవరం, కాజులూరు మండలాల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల నారాయణమూర్తి, స్వచ్ఛ్ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, జనసేన అధ్యక్షులు చిర్రా రాజకుమార్ లు పాల్గొన్నారు. సోమవారం నాడు రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్ మండలాల వారికి నిర్వహించగా, మంగళవారం కాజులూరు, కె గంగవరం మండలాల ప్రజలకు ప్రజా దర్బార్ నిర్వహించారు. దివ్యాంగుల పెన్షన్, దివ్యాంగ ఉపకరణాలు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఇళ్ల స్థలాలు, ఉద్యోగ అవకాశాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ తదితర సమస్యలపై అధికంగా అర్జీలు అందాయి. మంత్రి సుభాష్ స్వయంగా అర్జీలు పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులును ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీ నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజాదర్బార్లో స్వీకరించిన అర్జీలు తక్షణం పరిష్కారం చూపి కూటమి ప్రభుత్వానికి అధికారులు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మంచి ఆశయంతో చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం పట్ల ప్రజల్లో మరింత విశ్వాసం కలిగేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డిఈ రాంబాబు, కాజులూరు తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, మండల ప్రజా పరిషత్ అధికారి జె. రాంబాబు, కె.గంగవరం ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై లక్ష్మణ్, ఉపాధి భవన్ ఇన్చార్జి కీర్తి, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాదర్బార్‌లో మంత్రి సుభాష్ ఔదార్యం**

ప్రజాదర్బార్లో ఉదయం నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్ కొంతమంది అర్జీదారుల కష్టాలు చూసి మానవతా దృక్పథంతో పలువురికి ఆర్థికంగా సహాయం అందించారు. చోడవరం కు చెందిన అయినవిల్లి సత్యవతి మానసిక వ్యాధితో బాధపడుతుండగా మంత్రి సుభాష్ ఆమెకు రూ. 10 వేలు చెక్కు అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. అలాగే తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అముజూరు గ్రామానికి చెందిన సాక చిన బంగారాజు కు రూ. 3 వేలు ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు అందజేశారు. అలాగే రామచంద్ర పురంకు చెందిన నడిపల్లి సత్యనారాయణ ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ప్రజా దర్బార్ కి వచ్చారు. అతని ఆరోగ్య సమస్య తెలుసుకొని నెలకు సరిపడా అవసరమైన మందులు కొని అందించారు. కేవలం అర్జీలు తీసుకోడానికే పరిమితం కాకుండా, మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేయడం పట్ల అటు అధికారులు, ఇటు అర్జీదారులు మంత్రి సుభాష్ మంచితనానికి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే అర్జీ దారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం, మందులు, అర్జీదాలకు భోజన సదుపాయం కల్పించి ప్రజల మన్ననలు పొందారు.

### 50శాతం మెడికల్ సీట్లు ప్రైవేటుకు

# కేటాయించింది జగన్ ప్రభుత్వమే



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మెడికల్ కాలేజీలు నిర్మాణంపై వైసిపి చేస్తున్నది దుష్ప్రచారమే కోటి సంతకాలు కార్యక్రమానికి హడావుడి తప్ప ప్రజా స్పందన లేదు పిపి పద్ధతిపై వైసీపీది అసత్య ప్రచారం పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా పెరుగుతాయనేది వాస్తవం.ప్రజలు అడిగే ప్రశ్నలకు వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ కోటాకు 50శాతం సీట్లు కేటాయిస్తూ జీ.ఓ.నెం: 107, 108,133 లను విడుదల చేసింది జగన్ ప్రభుత్వం కాదా? ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఖర్చు చేయని మాట వాస్తవం కాదా? ఖర్చుచేసిన రూ.1550కోట్లు మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వ నిధులు మాత్రమే కాదా?నాలుగేళ్ల జగన్ పాలనలో నిర్మాణాలు పూర్తి అయింది కేవలం 18 శాతం మాత్రమే కాదా?మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇలా ఏళ్ల గడిస్తే 1750 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం ఉంది.అలాగే పీజీ సీట్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉన్న విషయం వాస్తవం కాదా?జగన్ ప్రభుత్వ విధానం కన్నా కూటమి ప్రభుత్వ పీపీపీ విధానం వల్ల మన రాష్ట్ర విద్యార్థులకు ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా వస్తాయనేది నిజం అలాగే ప్రైవేట్ కోటాలో కూడా మరో 110 సీట్లు పెరిగి మొత్తం 220 సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు అదనంగా వస్తాయనేది వాస్తవం పీపీపీ పద్ధతిలో కూడా ఇప్పటిలాగే 50శాతం మెడికల్ సీట్లు ప్రభుత్వ కోటాలోనే భర్తీ చేస్తారు. ప్రభుత్వ ఫీజు మాత్రమే ఉంటుందనేది వాస్తవం.పీపీపీ విధానంలో అయితే రాబోయే రెండేళ్లలో కాలేజీల నిర్మాణాలు జరిగి అందులో 1750 సీట్లు త్వరగా మన విద్యార్థులు పొందుతారు.కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలో ఆ ప్రభుత్వం నిర్మిస్తున్నది అలాగే అనేక రాష్ట్రాల్లో పీపీపీ విధానం జరుగుతుంది.గత చంద్రబాబు పాలనలో జేగురుపాడు విద్యుత్ ప్లాంట్లు పీపీపీ విధానంలో నిర్మించారు, 33 ఏళ్లు పూర్తి అయినందున అది నేడు ప్రభుత్వ పరమైంది. గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం.విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్.జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటుంది వాస్తవం 1995-2004 మధ్య చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవిన్యూ డివిజన్ కొక ఇంజనీరింగ్ కాలేజీ పెట్టడం వలనే కదా నేడు రాష్ట్రంలో డాక్టర్ల కొరత లేకుండా ఉంది. అలాగే ప్రతి నలుగురు ఎన్.ఆర్.ఐలో ఒకరు తెలుగువారు ఉన్నారంటే అది ఆనాడు చంద్రబాబు తీసుకున్న మంచి నిర్ణయం.నేడు ఏపీలో 18 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు,మరో 18 ప్రైవేట్ మెడికల్ కాలేజీలతో సమతూకంగా ఉందంటే అది చంద్రబాబు అనుసరించిన హైబ్రిడ్ విధానం.. చైనా, వియాత్నాం హైబ్రిడ్ విధానం అమలు పరచడం వల్ల ఆ దేశాలు ప్రముఖ ఆర్థిక శక్తులుగా నేడు విలసిల్లుతున్నవి- క్యూబా, నార్త్ కొరియా దేశాలు పిడివాదం వల్ల, హైబ్రిడ్ విధానం అవలంబించక పోవడం వల్ల వెనకబడి పోయాయి. మెడికల్ కాలేజీల పేరుతో జగన్ చేస్తున్నది రాజకీయ స్వార్థ ప్రయోజనాలకే గాని రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదనేది వాస్తవం.నీతి ఆయోగ్ రిపోర్ట్ ప్రకారం వైద్య, ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు పాలన (2014-19)లో 4 వస్థానంలో ఉన్న ఏపీని, జగన్ పాలన (2019-24)లో 10వ స్థానానికి దిగజార్చింది. చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీని స్థాపించలేదని జగన్ ముఠా చేసే ప్రచారం పచ్చి అబద్ధం.చంద్రబాబు, ఎన్టీఆర్ పాలనలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, ప్రస్తుత నవ్యాంధ్రలో 28 మెడికల్ కాలేజీలు స్థాపించింది నిజం,చంద్రబాబు సంకల్పం హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం అనేది బహిరంగ సత్యం.వైద్య కళాశాలలో పై కోటి సంతకాల పేరుతో వైసిపి నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరు అని టిడిపి సీనియర్ నాయకులు తెలియజేశారు.

# సర్పంచ్ భగవన్ దాస్ మృతి...

## పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల వైసిపి నాయకులు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం డి రావులపాలెం గ్రామ సర్పంచ్ ఉండు ఉండురు భగవన్ దాస్ ఇటీవలే ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. ఈయన గతంలో జడ్పీటీసీ గా పనిచేశారు.జనసేన పార్టీ లో చేరి పార్టీ కి సేవలందించారు.ఈయన మృతితో గ్రామం లో విషాదఛాయలు అలముకున్నాయి. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ, తిక్క ప్రసాద్, గేద్దం సురేష్ బాబు, దేవరపల్లి నరేష్, తదితరులు మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

### దళితులపై జరుగుతున్న అన్యాయంపై

# ఖండించిన ఎమ్మార్పీఎస్



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయ పురం మండలం లొల్ల గ్రామములోని ఇరిగేషన్ కాలువ గట్టుపై 1987-88 కాలంలో తొమ్మిది మంది లబ్దిదారులకు చెట్టు - పట్టా పథకం ద్వారా మంజూరు చేసియున్నారు. మాదిగలకు జీవనోపాధి నిమిత్తమై మనిషికి ఒక్కింటికి 60 కొబ్బరి మొక్కలు వేసుకొని తద్వారా జీవనోపాధి పొందుట నిమిత్తం ఇచ్చియున్నారు.ఈ మధ్యకాలంలో ఇరిగేషన్ అధికారులు ఏవిధమైన నోటిసు ఇవ్వకుండా చెట్టు - పట్టా లబ్దిదారుల యొక్క మొక్కలను క్రేన్ సహాయంతో పెరికి వేసినారు. లబ్దిదారులు ఇరిగేషన్ వారిని అడిగితే ప్రభుత్వం వారు ఆదేశాలు ద్వారా మొక్కలు తొలగించమన్నారు అని చెపుతున్నారు. అదే స్థలంలో అగ్రకులం వారు మొక్కలు , పాకలు వేసి యుంటుండగా , వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అగ్రకులాల వారికి కొమ్ముకాసి, ఆత్రేయపురం ఇరిగేషన్ జేఈ గారు ఎటువంటి అధికారుల అనుమతులు లేకుండా పై నుండి ఆదేశాలు వచ్చాయి అనే తప్పుడు సమాచారంతో చెట్టు - పట్టా పథకం యొక్క లబ్దిదారులు అయిన మాదిగల చెట్లను మాత్రమే తొలగించియున్నారు. సదరు విషయముపై చెట్టు - పట్టా పథకం యొక్క లబ్దిదారులు అయిన మాదిగలకు రక్షణ కల్పించి, జీవనోపాధి ఇప్పించవలసినదిగా ఆత్రేయపురం ఇరిగేషన్ జేఈ గారికి వినతి పత్రం ఇవ్వగా తగువిధమైన చర్యలు తీసుకోని పై అధికారులకు రిపోర్టు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారంలో ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ మాట్లాడుతూ ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారికి విషయం తెలియజేయడం జరిగింది. వారి ఆదేశాలు మేరకు మీరు పూర్తి న్యాయం లబ్దిదారులకు చేయకపోతే ధర్నా చేసి, న్యాయం చేసేవరకు పోరాటం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ మాదిగ, ఎం.ఎస్.పి నియోజక వర్గ ఇంచార్జ్ కాపా నాగరాజు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్., ఎం.ఎస్.పి. సీనియర్ నాయకులు ముప్పిడి రాజు, రాచర్ల అరుణ్, కొడమంచిలి చిరంజీవి, యార్లగడ్డ మమ్ము, లొల్ల గ్రామ చెట్టు - పట్టా పథకం యొక్క లబ్దిదారులు అందరూ పాల్గొన్నారు.



### ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీతో

# జీవన ప్రమాణాలు మెరుగు

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

**లబ్ధిదారుల్లో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి : చిలుకూరి రామ్ కుమార్**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని బాబు గంగాధర్, పాపయ్యమ్మ ఫంక్షన్ హాలులో దీపం-ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు. శంఖవరంలోని సింధు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ, పెదమల్లాపురంలోని ఉషా మానసా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ, కత్తిపూడిలోని శివ సూర్య ఇండేన్ గ్యాస్ ఏజెన్సీల నుంచి రౌతులపూడి, శంఖవరం మండలాల్లోని 700 మంది మహిళా లబ్దిదారులకు ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు అయ్యాయి. కత్తిపూడిలోని శివ సూర్య ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొన్ని గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లు, రెగ్యులేటర్లు, సురక్ష హెూస్‌లు, డీజీసీ బుక్‌లు, బాండ్ పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే లాంఛనంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు వంట సమయంలో ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తించి, వారికి సురక్షితమైన ఎల్పీజీ గ్యాస్ సౌకర్యం అందించాలనే లక్ష్యంతో పేద, బలహీన వర్గాల కుటుంబాలకు పొగ రహిత వంట గ్యాస్ పొయ్యి సౌకర్యాన్ని



ఉచితంగా అందిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా దీపం-ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అమలు చేస్తున్నాయి అన్నారు. ఈ పథకం అమలు ఫలితంగా మహిళల ఆరోగ్య పరి రక్షణతో పాటు, వారి కుటుంబాల్లోని సభ్యుల జీవన ప్రమాణాలు కూడా మెరుగు పడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంలో అర్హులైన మహిళా లబ్దిదారుల బ్యాంకుల ఖాతాల్లో రాయితీ సొమ్ములను ఎన్.డి.ఎ. ప్రభుత్వం జమ చేస్తున్నదని ఆమె పేర్కొన్నారు. మహిళల మోముల్లో చిరునవ్వులు చూడటం ఎన్.డి.ఎ. ప్రభుత్వ లక్ష్యాల్లో ఒకటి. అందుకే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కంటే మన ప్రత్తిపాడు నియోజక వర్గంలో ఎక్కువ మంది లబ్ధిదారులకు ఈ ఉచిత ఉజ్వల పథకం వర్తించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రకటించారు. మరో అతిథి, కాకి నాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు, దీపం-ఉజ్వల పథకం జిల్లా కమిటీ సభ్యులు చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉజ్వల పథకం లబ్దిదారుల్లో మైదాన ప్రాంతాల కంటే గిరిజన ప్రాంతాల్లోని లబ్దిదారులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. గిరిజనులు ఎక్కువగా తమ చుట్టూ ఉచితంగా లభిస్తున్న అటవీ కట్టెలతో వంట చేసుకుంటారని, వీరికి ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీలో ప్రాధాన్యం ఇస్తే గిరిజన మహిళల ఆరోగ్యం మెరుగు పడడంతో పాటు అటవీ వృక్ష సంపదను కాపాడినట్టు ఔతుంది అన్నారు. గిరిజనులకు ప్రాధాన్యత ఇచ్చే విషయమై అవసరమైతే లబ్దిదారుల ఎంపిక మార్గదర్శకాలను సైతం సడలించాలని కోరుతూ ఉజ్వల జిల్లా ఎంపిక కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ షాప్ మోహన్ సగిలి దృష్టికి తమ డిమాండును తీసుకుని వెళ్తానని చిలుకూరి రామ్ కుమార్ గిరిజన పక్షపాతిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండలాధీశురాలు గంటిమళ్ళ రాజ్యలక్ష్మి, మాజీ మండలాధీశుడు ఇటంశెట్టి సూర్య భాస్కరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు బచ్చల గంగ, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి), రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ), నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, మండల తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షుడు బద్ది రామారావు ప్రసంగించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మేనేజర్ వి.గోపాలం, శంఖవరం సింధు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యజమాని కాకర రాజబాబు, పెదమల్లాపురం ఉషా మానసా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యజమాని పులి మధు, కత్తిపూడిలోని శివ సూర్య ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యజమాని నాయుడు రాజా, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బాల్య వివాహాలు అరికట్టడంలో

# మార్పు మనతోనే మొదలవ్వాలి

**బాలికలకు ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ పంతం ఫౌండేషన్‌తో ఇప్పిస్తాం : రూరల్ ఎమ్మెల్యే పంతం**



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా అందరూ కలిసి తీర్చిదిద్దాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. కాకినాడ రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ వై లక్ష్మి ఆధ్వర్యంలో కరప ఎంపీడీవో ఆఫీస్ ప్రక్కనున్న చంద్రన్న సమావేశ మందిరంలో జరిగిన వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఉపాధ్యాయురాలుగా పాఠశాలల్లో బాలికలను ప్రతి క్షణం రక్షించాలి, 'గుడ్ టచ్-బ్యాడ్ టచ్'పై అవగాహన కల్పించాలని సూచించారు. తన సొంత ఖర్చుతో పంతం, తదేక ఫౌండేషన్ ద్వారా బాలికలకు కరాటే శిక్షణ ఇప్పించేందుకు కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం అంగన్వాడికి కరప సెక్టర్ పరిధిలోని 5జి స్మార్ట్ ఫోన్ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె.శ్రీనివాస్, తహశీల్దార్ టి.దుర్గాప్రసాద్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ కడలి ఈశ్వరి, పెంకె శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్ పి.జి. సత్యనారాయణ, భోగిరెడ్డి కొండబాబు,ఆత్మ చైర్మన్ చంద్రశేఖర్ , ఏఎంసి చైర్మన్ ముద్రగడ రమేష్, బండారు మురళి, భోగి రెడ్డి గంగాధర్, మెండు గోవిందు,ఐసిడియస్ సూపర్వైజర్లు అధికారులు పాల్గొన్నారు.

# "ది శంఖవరం ప్రెస్ క్లబ్" ఎన్నిక ఏకగ్రీవం ...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని అన్నవరం పంచాయతీని మినహాయించి మిగతా 13 పంచాయతీలకు చెందిన "ది శంఖవరం ప్రెస్ క్లబ్" నూతన కార్యవర్గం ఎన్నిక విజయవంతంగా జరిగింది. శంఖవరం మాజీ సర్పంచ్ పగడాల మోహన్ సన్యాసి రావుకు స్థానికంగా ఉన్న వ్యవసాయ క్షేత్రంలో సీనియర్ జర్నలిస్ట్ జక్కల నాగసత్యనారాయణ ఎన్నికల అధికారిగా మంగళవారం ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ప్రెస్ క్లబ్బులో మొత్తం 23 మంది విలేకరులు ఉన్నారు. వీరిలో కత్తిపూడికి చెందిన ఐదుగురు విలేకరులకు గాను నలుగురు విలేకరులు వివిధ వ్యక్తిగత కారణాలవల్ల ఈ ఎన్నికకు హాజరు కాలేదు. మిగతా 19 మంది విలేకరులతో నాలుగింట మూడొంతులు హాజరు (కోరం) సరిపోడంతో వీరి నుంచి అధ్యక్షుడుగా రేలంగి దొరబాబు, ఉపాధ్యక్షుడిగా కోలా చంద్రరావు, కార్యదర్శిగా గుణపర్తి అపురూప్, సంయుక్త కార్యదర్శిగా బైరా రామారావు, కోశాధికారిగా యండమూరి వెంకట్రావు (బాబి), గౌరవ అధ్యక్షులుగా జక్కల నాగసత్యనారాయణ, ఎన్నిక అయ్యారు. మిగతా వారు సభ్యులుగా కొనసాగుతారు. ప్రెస్ క్లబ్ సభ్యులు, వారి కుటుంబాల్లోని సభ్యుల కష్ట, నష్టాల్లో అందరు విలేకరులు సమిష్టిగా చేదోడు వాదోడుగా ఉంటూ, విలేకరుల సంక్షేమానికి పరస్పరం కృషి చేయాలని ఈ సందర్భంగా ది శంఖవరం ప్రెస్ క్లబ్ ఏకగ్రీవంగా తీర్మానించింది. నూతన అధ్యక్షుడు రేలంగి దొరబాబుకు శాలువా కప్పి, పూల మాలాంకృతుడిని చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మాజీ సర్పంచ్ పగడాల మోహన్ సన్యాసిరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.

# నేడు తునిలో స్త్రీ శక్తి సదస్సు నిర్వహణ

**నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో హాజరు కానున్న మహిళలు**

**ఎమ్మెల్యే యనమల దివ్య అధ్యక్షతన సభ - ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు**

**సభా ఏర్పాట్లపై నియోజకవర్గ ముఖ్య నాయకులతో యనమల సమీక్ష**

**తుని, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం దిగ్విజయంగా అమలు కావడమే కాకుండా, లక్షలాది మంది మహిళల ఆర్థికాభివృద్ధికి కారణమవడంతో ఆ ఆనందాన్ని తుని నియోజకవర్గ మహిళలతో పంచుకునేందుకు ఎమ్మెల్యే యనమల దివ్య సన్నద్ధమయ్యారు. ఈ నెల 17న తునిలో స్త్రీ శక్తి మహిళా సదస్సును అట్టహాసంగా నిర్వహించనున్నారు. తుని పట్టణంలోని గణపతి నగర్ సీతారామ కన్వెన్షన్ ఈ ప్రతిష్టాత్మక సభకు వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ముఖ్యఅతిథిగా



హాజరు కానున్నారు. ఈ మేరకు శనివారం తుని మండలంలోని తేటగుంట క్యాంపు కార్యాలయంలో సభ నిర్వహణకు సంబంధించిన అంశాలపై నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సమావేశం అయ్యారు. సభ నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, నియోజవర్గంలోని ప్రతి గ్రామం నుంచి మహిళలకు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. స్త్రీ శక్తి పథకం వల్ల రాష్ట్రంలో మహిళలకు జరుగుతున్న మేలును వివరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఈ సందర్భంగా యనమల చెప్పారు. పార్టీ శ్రేణుల సహకారంతో ఈ సభను దిగ్విజయం చేసేందుకు కసరత్తు చేయాలని యనమల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సభ నిర్వహణకు సంబంధించి నాయకులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి, మున్సిపల్ మాజీ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, సీనియర్ నేతలు మోతుకూరి వెంకటేష్, పోలిశెట్టి రామలింగేశ్వరరావు, యనమల లక్ష్మణరావు, పోతల సూరిబాబు, నార్ల భువనసుందరి, గాడి రాజబాబు, పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, మళ్ల గణేష్, నార్ల రత్నాజీ పాల్గొన్నారు.

### గర్ల్స్ హైస్కూల్‌లో

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడకం, ఈవ్‌టీజింగ్, మహిళల భద్రత, సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మంగళవారం కాకినాడ సాలిపేట గర్ల్స్ హై స్కూల్‌లో జరిగింది. ట్రాఫిక్ పోలీసు అధికారులు విద్యార్థినిలతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై వివరించారు. జీబ్రా లైన్లు లేని చోట్ల రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించకూడదని, ఆటో వెనుకభాగంలో లేదా డ్రైవర్‌కు ఇరువైపులా కూర్చోవద్దని సూచించారు. బస్సుల్లో ఫుట్‌బోర్డ్ ప్రయాణం ప్రమాదకరమని తెలిపారు. అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. మద్యం, సిగరెట్లు, డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. ఈవ్‌టీజింగ్, హరాస్మెంట్, స్టాకింగ్ వంటి వేధింపులకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని, మహిళలకు చట్టపరమైన ప్రత్యేక రక్షణలు ఉన్నాయని తెలియజేశారు. సైబర్ నేరాలపై భాగంగా ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, ఆన్‌లైన్ జాబ్స్, డిజిటల్ అరెస్టుల గురించి వివరించి, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 112, 1930, 1972 ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్‌స్పెక్టర్ ఎన్. రమేష్, ట్రాఫిక్-1 ఎస్ఐ పి కిశోర్‌కుమార్‌తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవసారి టిడిపి జిల్లా అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ నియామకం

**స్వగ్రామంలో అంబరాన్ని అంటిన సంబరాలు - అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**



**జగ్గంపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి మళ్లీ ఆయనకే అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం మంగళవారం సాయంత్రం స్థానిక రావులమ్మ అమ్మవారి ఆలయం వద్ద జ్యోతుల నవీన్ ప్రత్యేక పూజలు నిర్వహించి అభిమానుల కోలాహలం మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అభిమానులు మందు గుండు సామాగ్రితో జై జై నినాదాలతో ఆ ప్రాంతమంతా హెూరు ఎక్కించారు. తెలుగుదేశం పార్టీ జగ్గంపేట నియోజకవర్గ నాయకులు అందరూ విచ్చేసి ఆయనను పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ అధిష్టానం నుంచి మళ్లీ నాకు రెండోసారి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి జిల్లా టిడిపి నాయకులు అందరికీ నా దైవం నా తండ్రి జ్యోతుల నెహ్రూకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండా రెపరెపలాడే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, తోట రవి, వీరం రెడ్డి కాశి బాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, పైడిపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ నగరపాలక సంస్థలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్

# మనీషా బాధ్యతల స్వీకరణ



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా అవగాహన చేసుకునే భాగంగా శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ మనీషా మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. శిక్షణ కాలంలో భాగంగా వారం రోజుల పాటు నగరపాలక సంస్థలో కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ, రోజువారీ పరిపాలనా కార్యకలాపాలను అధ్యయనం చేయనున్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్ పి వెంకట్రావు,కార్పొరేషన్ మేనేజర్ సీతారాం తదితర అధికారులు ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు ఆమెకు స్వాగతం పలుకుతూ పరిచయం చేసుకున్నారు.

# నీటి పన్ను బకాయిలపై చర్యలు ప్రారంభం

**కాకినాడ నగరంలో కుళాయి కనెక్షన్ల తొలగింపు**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పెరుకుపోయిన నీటి పన్ను బకాయిల వసూలు కోసం కఠిన చర్యలు ప్రారంభించినట్లు నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం నుండి నగరంలో పలు ప్రాంతాలలో బకాయి ఉన్న వినియోగదారుల కుళాయి కనెక్షన్ల తొలగింపు కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో ఉన్న కమర్షియల్ మరియు నివాస గృహ యజమానులు తమపై పెండింగ్‌లో ఉన్న నీటి పన్నును తప్పనిసరిగా 2025 డిసెంబర్ 25వ తేదీలోగా చెల్లించాలని సూచించారు. నిర్దేశిత గడువు లోపు నీటి పన్ను చెల్లించని పక్షంలో సంబంధిత కుళాయి కనెక్షన్లు తొలగించబడతాయని, ఒకసారి తొలగించిన కనెక్షన్లను తిరిగి పునరుద్ధరించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. అంతేకాకుండా బకాయి మొత్తాల వసూలు కోసం చట్టపరమైన చర్యలు కూడా తీసుకోబడతాయని ఇంచార్జ్ కమిషనర్ అన్నారు. నగర అభివృద్ధి కార్యక్రమాలు, తాగునీటి సరఫరా నిర్వహణ సజావుగా సాగాలంటే ప్రజలు బాధ్యతగా పన్నులు చెల్లించాలని ఆయన కోరారు. నీటి పన్ను చెల్లింపులో నిర్లక్ష్యం వహించకుండా, వెంటనే బకాయిలను చెల్లించి సహకరించాలని నగర ప్రజలకు ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# 'రంగరాయ'లో వసతి గృహాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన రంగరాయ వైద్య కళాశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన వైద్య విద్యార్థిని,విద్యార్థుల వసతి గృహాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్ సభ లో సప్లిమెంటరీ డిమాండ్స్ ఫర్ గ్రాండ్స్ పై జరిగిన చర్చలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న 1.32 లక్షల కోట్ల ప్రతిపాదిత అదనపు వ్యయాన్ని జాతీయ ప్రయోజనాలతో పాటు నియోజకవర్గాల స్థాయిలో ప్రాంతీయ అవసరాలకు వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా కాకినాడ పార్లమెంట్ పరిధిలో ప్రతిష్టాత్మక రంగరాయ వైద్య కళాశాల ఆవరణలో అసంపూర్తిగా నిలిచిపోయిన వైద్య విద్యార్థుల వసతి గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రంగరాయ కళాశాలలో నిర్మాణంలో ఉన్న పీజీ లేడీస్ హాస్టల్ 35 శాతం, పీజీ జెంట్స్ హాస్టల్ 15 శాతం పనులు మాత్రమే పూర్తవగా యూజీ హాస్టల్ ఇంకా బేస్మెంట్ స్థాయిలోనే ఉందన్నారు. ప్రస్తుతం కళాశాలలో వినియోగంలో ఉన్న

**లోక్ సభలో కేంద్రాన్ని కోరిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



వసతి గృహాలు శిధిలావస్థకు చేరవడంతో వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ ఏడాది అక్టోబర్ లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి స్వయంగా పరిశీలించానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గుర్తు చేశారు. కేంద్రం తక్షణం స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన జి౦4 పీజీ లేడీస్ హాస్టల్ నిర్మాణానికి రూ. 21.25 కోట్లు, జి౦3 పీజీ జెంట్స్ హాస్టల్ నిర్మాణానికి రూ. 10.90 కోట్లు నిధులు మంజూరు చేయాలని తద్వారా విద్యార్థుల వెతలు తీరడంతో పాటు, కళాశాలలో పీజీ సీట్లు విస్తరించేందుకు దోహదపడుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# కరప పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ పాటిల్ దేవరాజ్ మానిష్ కరప స్టేషన్ సందర్శించి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది డ్యూటీ రోస్టర్, ప్రాథమిక రిపోర్ట్ రికార్డులు, చార్జ్ మెమోలు, క్రిమినల్, సివిల్ కేసులు వివరాలు 2023 నుండి 2025 క్రైం రేటు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలలో, దేవాలయాలు, బడులు, అంబేద్కర్ స్టాట్యూ వద్ద సీసీ కెమెరాలను పెట్టించాలని ఎస్సై టి సునీతకు తెలిపారు. క్రైమ్ రేటు తగ్గిందని సీఐ ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ సూరిబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# 20న పవన్ నిడదవోలు పర్యటన ఖరారు

**వేదిక ఏర్పాటుకు పలు ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన మంత్రి కందుల**

**వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ - సభాస్థలిపై తుది నిర్ణయం తీసుకున్నాక మరలా వెల్లడి**



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిడదవోలులో రూ.1400 కోట్లతో చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి డిసెంబర్ 20న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో సంబంధిత కార్యక్రమం ఏర్పాట్ల కోసం రెండు మూడు ప్రాంతాలను మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి మండలంలో హైవే సమీపాన బహిరంగ వేదిక ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం ఎయిర్ పోర్టు నుండి రోడ్డు మార్గాన సభా వేదికకు రానున్నట్టు వెల్లడించారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా నిడదవోలు నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి శుద్ధి చేసిన త్రాగునీరు అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సభా వేదిక ప్రాంతం తుది నిర్ణయానికి వచ్చాక పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ఎవరికి ఏ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెదేపా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా బొడ్డు

**బొడ్డు నియామకం పట్ల కార్యకర్తలలో ఆనందోత్సవం**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బొడ్డు వెంకటరమణ చౌదరి నియామకం పట్ల రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. మంగళవారం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు మూడు మండల నాయకులు విచ్చేసి కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే నాగకేశవరావు, గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు తదితరులు బొడ్డు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు బొడ్డుకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని నియోజకవర్గంలో పార్టీకి మరింత ప్రతిష్ట పెంచారన్నారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులంతా ఏకతాటిపై నడిచి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ ప్రతిష్టను మరింత పెంచుతామన్నారు. విద్యావేత్త, సోమ్యుడు అయిన బొడ్డు ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీ ప్రతిష్ట పెంచడానికి అందరం కలిసి ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మార్ని రాము, చిట్టిప్రోలు పద్దరాజు, పుప్పాల వెంకటరత్నం, దాడి శ్రీను, అతికింశెట్టి కామరాజు, మాత ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి వచ్చాక రెండు బ్లాక్‌లు పూర్తయ్యాయి

- మెడికల్ కాలేజీ సమస్యలు మా దృష్టికి వచ్చాయి
- సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్ దృష్టిలో పెడతా ..
- గత పాలకులు చేసిన తప్పులు మాకు శాపాలుగా మారాయి
- దేశంలో పలు కళాశాల పిపిపి పద్ధతిలో నడుస్తున్నాయి
- రూ. 5 వేల కోట్ల అప్పుతో 17 కశాలలని చెప్పి దారి మళ్లించేసారు
- కోటి సంతకాలు సేకరణ చేశామని ఒక పార్టీ సంబరాలా
- నిజంగా కోటి సంతకాలు అయ్యాయా ఆత్మ పరిశీలన చేసుకోవాలి
- మెడికల్ కాలేజీ సమస్యలపై సమీక్ష అనంతరం ఎమ్మెల్యే వాసు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మెడికల్ కాలేజీ అసంపూర్తిగా ఉంటె, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.11 కోట్ల ఎం సిహెచ్ బ్లాకులో రెండు అంతస్తులు పనులు పూర్తిచేయడం వలన థర్డ్ ఇయర్ విద్యార్థులకు క్లాసులకు అనువుగా ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. అయితే తరచూ ఇక్కడ సందర్శిస్తునే ఉన్నామని, ఇంకా సమస్యలు ఉన్నాయని అన్నారు. మంగళవారం ఉదయం గవర్నమెంట్ మెడికల్ కాలేజీని కూటమి నాయకులతో కల్సి ఆయన సందర్శించారు. విద్యార్థులు, సిబ్బంది , ఎపి ఎం ఎస్ ఐ డి సి అధికారులతో సమావేశం అయ్యారు. కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ భవనం, హాస్టల్ నిర్మాణ పనులు మందగమనంగా జరగడం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించి, సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ కాలేజీకి టైం లైన్ రావాలని, హాస్టల్ నిర్మాణం జి ప్లస్ 7నిర్మాణ దశలో ఉందని అన్నారు. హాస్టల్ నిర్మాణం కూడా తగిన సమయంలో తగిన సమయంలో పూర్తికాకపోతే విద్యార్థులు ఇబ్బంది పడతారని ఆయన అన్నారు. హాస్టల్ లో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని, హాట్ వాటర్ కి సంబంధించి గీజర్స్ పనిచేయడం లేదని, స్టడీ రూమ్ లో సౌకర్యాలు లేవని ఆయన అన్నారు. కాలేజీ అయ్యాక హాస్టల్ కి వచ్చి చదువుకోడానికి కనీస వసతులు లేకపోవడం విచారకరమన్నారు. గత పాలకులు చేసిన తప్పులు తమకు శాపాలుగ మారుతున్నాయని ఎమ్మెల్యే వాసు అన్నారు. కట్టిన కాలేజీల్లో కూడా సౌకర్యాలు అధ్వాన్నంగా ఉన్నాయని, వాటిని సరిచేసుకుంటూ వెళుతున్నామని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇన్ని సమస్యలు వెంటాడుతుంటే , నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడం మానేసి కోటి సంతకాల సేకరణ అంటూ వైసిపి వాళ్ళు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. విద్యాసంస్థలతో రాజకీయాలు అనేది చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కోటి సంతకాలు నిజంగా అయ్యాయా అనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఎందుకంటే సిటీ నియోజకవర్గంలోనే 100, 200ఇచ్చి సంతకాలు చేయించారని ఆయన ఆరోపించారు. కనీసం బాధ్యతగా విద్యార్థుల సమస్యలు అడిగారా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. గెలిస్తేనే వచ్చి, లేకుంటే గాలికి వదిలేస్తారా అని ఆయన నిలదీశారు. ఇక్కడ గుర్తించిన సమస్యలను మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్ దృష్టిలో పెడతానని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టిలో పెడతామన్నారు. బాధ్యతగా తీసుకుని అన్నింటిని పూర్తిచేస్తామని అన్నారు. సెప్టెంబరు లోగా హాస్టల్ లో కొన్ని ఫ్లోర్స్ అయినా తేవాలని, అలాగే సమయం నిర్ణయించుకుని సరిచేయాలని చూస్తున్నామని అన్నారు. నిజానికి మెడికల్ కాలేజీల కోసం ఐదువేల కోట్లు అప్పుచేసి దారిమళ్లించి వైసిపి వాళ్ళు వదిలేశారని ఆయన విమర్శించారు. ఇప్పుడు అన్నీ సరి చేస్తున్నామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు, సిబ్బంది తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా పలు శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు ఒకరినొకరు ఆప్యాయంగా అలింగనం చేసుకుంటూ, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కులమతాలకు అతీతంగా నిర్వహించిన ఈ వేడుకల్లో అందరూ పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, విద్యాశాఖఅధికారి టి కుశలోవ దొర, ఏపిఎం సూరమ్మ, హౌసింగ్ ఏఈ రమణ, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజా దర్బార్ : బత్తుల

**గాడాల్లో 35 లక్షల రూపాయలతో డ్రైన్లు**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తక్షణ పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని గాడాల గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజలు పలు సమస్యలపై శాసనసభ్యులు బత్తులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ప్రజా దర్బార్ దోహదపడుతుందన్నారు. గాడాల గ్రామంలో రోడ్లు, డ్రైన్లు, విద్యుత్తు, తల్లికి వందనం, పందుల నిర్మూలన వంటి సమస్యలు వచ్చాయన్నారు. నాలుగైదు రోజుల్లో 35 లక్షల రూపాయలతో డ్రైన్లు, 6.50 కోట్లతో గాడాల నుండి గుమ్ములూరు రోడ్డు, 1.50 కోట్లతో కోరుకొండ, గాదరాడ, రాజానగరంలో లైబ్రరీలు, గాడాలలో వైద్యం కోసం మెరుగైన ఆసుపత్రి, దళితుల స్మశాన వాటిక అభివృద్ధికి త్వరలో చర్యలు చేపడతామన్నారు. పందుల వల్ల రైతుల వ్యవసాయం దెబ్బతింటుందని, యజమానికి నోటీసులు ఇచ్చి వ్యవసాయాన్ని రక్షిస్తామన్నారు. రాజమహేంద్రవరం రుడా పరిధిలో ఉన్న 11 గ్రామాల్లో హౌసింగ్ బోర్డ్ మినహాయించి, మిగిలిన గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని, గ్రామాల అభివృద్ధికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించమని ప్రజలు కోరుతున్నారన్నారు. సుతపల్లి శ్యామలరావు తన డ్రైనేజీ సమస్యను శాసనసభ్యులు దృష్టికి తీసుకురాగా, నాలుగు రోజుల్లో పరిష్కరించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అడ్డాల శ్రీను, అడ్డాల శివ, మన్యం శ్రీను, అడపా శ్రీనివాస్, ముక్క రాంబాబు, తన్నీరు తాతాజీ, ఈవోపిఆర్డి ప్రతాప్, హౌసింగ్ ఏఈ రమణ, సెక్రెటరీ బాషా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 ఘన ప్రారంభం

**ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**




**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థుల క్రీడా ప్రతిభకు వేదికగా ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ (ఐపీఎస్జిఎం) -2025 మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు నందు ఘనంగా ప్రారంభమైంది. ఐటీ రంగానికే పరిమితం కావద్దు.. అనేక రంగాల్లో అవకాశాలు క్రీడాకారులకు ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రధాన అతిథిగా హాజరైన రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి క్రీడల ప్రారంభ సూచికగా బెలూన్లు, పావురాలను ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థులలో ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించి సమగ్ర వికాసానికి దోహదపడతాయని పేర్కొంటూ, పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కేవలం ఐటీ రంగంపైనే ఆధారపడకుండా ఆటోమొబైల్, సివిల్, ఫార్మా, పర్యాటక, సేవా రంగాలు వంటి అనేక రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, విదేశీ విద్య కోసం కూడా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృభాషలో విద్యను అభ్యసించడంతో పాటు ఇంగ్లీష్‌ను అనుసంధాన భాషగా, జర్మన్, ఫ్రెంచ్ వంటి విదేశీ భాషలపై కూడా ప్రావీణ్యం సాధించాలని సూచించారు. విదేశీ ఉన్నత విద్యాలయాల్లో సీట్లు పొందాలంటే చదువుతో పాటు క్రీడలు, సంగీతం, ఇతర రంగాల్లో ప్రతిభకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యా వ్యవస్థలో విస్తృత సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి, సోదరభావంతో క్రీడల్లో పాల్గొని స్పోర్ట్స్‌మన్‌షిప్పు చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ క్రీడా పోటీలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం 18-12-2025 న నిర్వహించనున్నారు. ఈ పోటీలలో మూడు జిల్లాల నుండి 25 పాలిటెక్నిక్ కళాశాలలు పాల్గొనగా, 500 మంది బాలురు, 220 మంది బాలికలు వివిధ ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్, రాజమహేంద్రవరం ప్రిన్సిపాల్ ఏ.మురళి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బోర్డ్ ఆఫ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, మంగళగిరి కార్యదర్శి జి.వి. సత్యనారాయణ మూర్తి, ఏ.యూ. రీజియన్ ప్రాంతీయ సంయుక్త సాంకేతిక విద్యా సంచాలకులు జి.వి. రామచంద్ర రావు, ప్రిన్సిపాల్ మురళి, రూరల్ నాయకులు మత్స్యేటి ప్రసాద్, మజ్జి పద్మావతి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పండూరి అప్పారావు, తలారి మూర్తి, నిమ్మలపూడి రామకృష్ణ, భీమరశెట్టి రమేష్, తదితరులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

# సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం ఎంపీడీవో ఎం.భారతి అధ్యక్షతన కూటమి ప్రభుత్వం తలపెట్టిన సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం ప్రభుత్వ హై స్కూల్ నందు మంగళవారం కబడ్డీ, అథ్లెటిక్స్, ఖో-ఖో, యోగా, వాలీబాల్ మరియు బ్యాడ్మింటన్ వంటి అటలను రాజానగరం నియోజవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రిబ్బన్ కట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ అండర్ 15 మరియు అండర్ 21 మహిళా మరియు పురుషుల విభాగాల ఆటల పోటీలలో ప్రతిభా వంతులైన వారిని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని అన్నారు. మూడు రోజుల పాటు క్రీడా సంబరాలు జరుగుతాయని యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేదుకే కేంద్ర ప్రభుత్వం ఈ పోటీలను తలపెట్టడం జరిగిందని అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించడానికి క్రీడలు ఎంతోగానో ఉపయోగపడతాయని అన్నారు. భారతదేశ మాజీ ప్రధాని భారత రత్న అటల్ బీహారీ వాజ్ పేయి జన్మదినం పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం దేశమంతటా ఘనంగా ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్రీడా ప్రాంగణంలో మువ్వెన్నెల జాతీయ జెండాను ఎగురవేసామని బత్తుల అన్నారు. విద్యార్థినీ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలకు ఉపాధ్యాయులు ఎంతగానో దోహదపడుతున్నారని అన్నారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులకు స్ఫూర్తి,ఆరోగ్యం మరియు సమిష్టి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరుగుతుందని వాటితోపాటు బహుమతులను మండల అధికారులు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ సొసైటీ చైర్మన్ మట్ట వెంకటేశ్వర్ రావు, ఎంపీపీ గుర్రాల జోత్స్న, ఎంఈఓ స్వామి నాయక్, తోలేటి బాబు,హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.వీరభద్రరావు, ఉపాధ్యాయులు కె.సూర్య కుమారి, బి.పుష్ప సరళ, ఐ.తమ్మయ్య, ఎం.బాను, ఎం.లావణ్య, పిడి విష్ణు తదితర కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**బొడ్డు వెంకటరమణ చౌదరికి జిల్లా పదవి దక్కడంతో**

# తెదేపా శ్రేణుల్లో కోలాహలం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** టీడీపీని జిల్లాలో మరింతగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో టిడిపిని మరింతగా బలోపేతం చేసేందుకు రుడా చైర్మన్‌గా పదవి నిర్వహిస్తున్న బొడ్డు వెంకటరమణ చౌదరికి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పదవిని ఇవ్వడంపై మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గెద్దం తిమ్మారావు అధ్యక్షతన మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ నందు టిడిపి శ్రేణులు ఆనందోత్సవాలతో టపాసులు పేల్చి,స్వీట్స్ పంచి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గెద్దం తిమ్మారావు,కాంద్రు శేఖర్,వలవల రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు చాలా బలమైనవని అందుకే ఇన్నేళ్లుగా ప్రజాదరణ పొందడం జరుగుతుందని అన్నారు.పార్టీలో ప్రతి ఒక్కరూ చాలా బాధ్యతగా కొనసాగుతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుందని పార్టీని నమ్ముకుని సౌమ్యుడుగా ఎంతో సమర్థవంతంగా బొడ్డు వెంకటరమణ చౌదరి పార్టీ శ్రేణులతో మమేకమై పార్టీని నడిపించడం సంతోషకరంగా ఉందని అన్నారు. పదవులు, అధికారం కోసం కాకుండా తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపించడానికి బొడ్డుకు సాటి,పోటీ ఎవరూ లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగన చినపోసియ్య,పుక్కాల శ్రీను,కుచ్చర్ల చంటి,చంద్రాల పనింద్ర,కోరా రాంబాబు, చంద్రాల వినోద్,గంటా రామకృష్ణ,వడ్లమూరి రామరాజు,కాంద్రు కాశీ విశ్వనాథం,ముల్లపూడి చంద్రమౌళి, కాంద్రు బుల్లి,పెండ్యాల చిన్ని,కాంద్రు సత్యనారాయణ, కోసూరి త్రిమూర్తులు రాజు, న్యాయవాది కొప్పాక రాజారావు,పైడిమళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పదవికి బొడ్డు వెంకటరమణ చౌదరి అర్హుడే..

**సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల**




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా బొడ్డు వెంకటరమణ చౌదరిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తించడం మంచి పరిణామమేనని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ఓ ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులను, కూటమి నాయకులను సమన్వయం చేసుకుంటూ ఇప్పటికే బొడ్డు వెంకటరమణ చౌదరి ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ తలపున తూర్పుగోదావరి జిల్లాకు చౌదరికి ప్రథమ స్థానం దక్కడంతో అన్ని పార్టీల నాయకుల్లో సంతోషం వెల్లువిరుస్తుందని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పదవిని దక్కించుకున్న బొడ్డు వెంకటరమణ చౌదరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పలివెల వీరబాబు తెలియజేశారు.

'ఓజి' డైరెక్టర్‌కు

# పవన్ కళ్యాణ్ గిఫ్ట్..

## బెస్ట్ ఇదే అంటున్న సుజీత్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ దర్శకుడు సుజీత్ కాంబినేషన్‌లో వచ్చిన రీసెంట్ చిత్రం 'ఓజి'బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఔట్ అండ్ ఔట్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని సుజిత్ తెరకెక్కించాడు. ఇక అభిమానులు పవన్ కళ్యాణ్‌ని ఎలా అయితే చూడాలని అనుకున్నారో, దర్శకుడు సుజిత్ ఆయన్ను అలాగే చూపెట్టాడు. పవన్ పవర్‌ఫుల్ యాక్షన్‌తో ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ హిట్‌గా నిలిచింది. ఇక ఈ సినిమాతో సుజీత్ తన సత్తా చాటాడు. తనకు ఇలాంటి భారీ విజయాన్ని అందించిన సుజిత్‌కు పవన్ కళ్యాణ్ తాజాగా ఓ కాస్ట్లీ గిఫ్ట్ ఇచ్చారు. సుజిత్‌కు పవన్ డిఫెండర్ కారును బహుమతిగా ఇచ్చారు. ఈ కారును పవన్ స్వయంగా సుజిత్‌కు అందించారు. తన అభిమాన హీరో నుంచి ఇలాంటి గిఫ్ట్ రావడంతో సుజీత్ సంతోషంలో మునిగిపోయాడు. తనకు ఇదే బెస్ట్ గిఫ్ట్ అంటూ తన సంతోషాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఇక ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సుజీత్‌కు కారు గిఫ్టుగా ఇచ్చిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓజి చిత్రంలో పవన్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించగా థమన్ సంగీతం అందించాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు.

# మరో ఐకానిక్ రోల్ చేయనున్న సాయి పల్లవి..?



అందాల భామ సాయి పల్లవి తన సహజమైన నటనతో ప్రేక్షకుల్లో తనకంటూ ఓ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకుంది. ఇక సాయి పల్లవి ఓ సినిమా చేస్తుందంటే ఆ సినిమాపై మంచి బజ్ క్రియేట్ అవుతుంది. ప్రస్తుతం ఆమె నితీష్ తివారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'లో సీతాదేవి పాత్రలో కనిపించనుంది. అయితే, ఆమె ఇప్పుడు లెజెండరీ కర్ణాటక గాయని ఎం.ఎస్.సుబ్బులక్ష్మి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందే బయోపిక్‌లో నటించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రానికి 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించనున్నారని, ఈ సినిమాను గీతా ఆర్ట్స్ బ్యానర్ నిర్మించే అవకాశముందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. భారతరత్న పురస్కారం అందుకున్న తొలి సంగీత కళాకారిణిగా ఎం.ఎస్.సుబ్బులక్ష్మి చరిత్ర సృష్టించారు. ఈ బయోపిక్‌లో ఆమె సంగీత ప్రయాణం, కీర్తి ప్రతిష్టలు సాధించిన తీరు ప్రధానంగా చూపించనున్నారు. గతంలో ఈ బయోపిక్‌లో విద్యా బాలన్ నటిస్తారని, ప్రసిద్ధ కాస్ట్యూమ్ డిజైనర్ అను పార్థసారథితో కలిసి ప్రత్యేక ఫోటోషూట్ కూడా చేశారనే వార్తలు అప్పట్లో వైరల్ అయ్యాయి. మరి సాయి పల్లవి ఈ బయోపిక్‌లో నటిస్తుందా లేదా అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.




# 'ధురంధర్' ఎఫెక్ట్..

## సోషల్ మీడియాను షేక్ చేస్తున్న పాకిస్తాన్ స్పై మీమ్స్

బాలీవుడ్‌లో తెరకెక్కిన లేటెస్ట్ స్పై యాక్షన్ డ్రామా 'ధురంధర్' బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ రన్ కొనసాగిస్తుంది. రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన ఈ సినిమాను ఆదిత్యధర్ డైరెక్ట్ చేశారు. ఇక ఈ సినిమాలో రణ్‌వీర్ పర్ఫార్మెన్స్‌కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ఈ సినిమా వసూళ్ల పరంగా బాక్సాఫీస్ దగ్గర రికార్డులు క్రియేట్ చేస్తోంది. అయితే, ఈ సినిమాలో రణ్‌వీర్ పాకిస్తాన్‌లో ఇండియన్ స్పైగా కనిపిస్తాడు. ఇప్పుడు దీనిని కాపీ చేస్తూ సోషల్ మీడియాలో మీమ్స్ వైరల్ అవుతున్నాయి. 'ఫస్ట్ డే యాజ్ ఏ స్పై ఇన్ పాకిస్తాన్' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో బోలెడన్నీ కామెడీ రీల్స్, మీమ్స్ సందడి చేస్తున్నాయి. ప్రేక్షకులు రణ్‌వీర్ చేసిన పాత్రకు బాగా కనెక్ట్ కావడంతో ఈ మీమ్స్ సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇక ఈ సినిమాలో సారా అర్జున్ హీరోయిన్‌గా నటించగా వెర్సటైల్ యాక్టర్ అక్షయ్ ఖన్నా విలన్ పాత్రలో నటించారు. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర రూ.500 కోట్ల గ్రాస్ వసూళ్లు దాటి దుమ్ములేపుతుంది.

# ఈసారి కూడా మల్లికా సాగరే..

## అసలు ఎవరీ బ్యూటీఫుల్ ఆక్షనీర్.. తన బ్యాక్ గ్రౌండ్ ఇదే






ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ కోసం మినీ ఆక్షన్ అబు దాబిలోని ఎతిహాద్ అరేనాలో మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ వేలంపాటలో మొత్తం 369 మంది ఆటగాళ్లను వేలం వేసే బాధ్యత మల్లికా సాగర్ దే. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ కోసం మినీ ఆక్షన్ అబు దాబిలోని ఎతిహాద్ అరేనాలో మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ వేలంపాటలో మొత్తం 369 మంది ఆటగాళ్లను వేలం వేసే బాధ్యత మల్లికా సాగర్ దే. గతంలో ఐపీఎల్ ఆక్షన్‌లను రిచర్డ్ మ్యాడ్లీ, హ్యూ ఎడ్మీడ్స్, చారు శర్మ వంటి వారు నిర్వహించారు. కానీ 2024 నుంచి మల్లికా సాగర్ ఈ కీలక బాధ్యతను స్వీకరించారు. ఆమె ఐపీఎల్ 2024 మినీ ఆక్షన్‌ను, సౌదీ అరేబియాలోని జెద్దాలో జరిగిన ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్‌ను విజయవంతంగా నిర్వహించారు. మల్లికా సాగర్ ఇప్పుడు ఐపీఎల్ వేలంపాటలో ఒక చరిత్ర సృష్టించే వ్యక్తిగా స్థిరపడ్డారు. 1975లో ముంబైలో వ్యాపార కుటుంబంలో జన్మించిన మల్లికా సాగర్.. ఫైన్ ఆర్ట్, క్రీడా ఈవెంట్ల వేలంపాట అనే రెండు విభిన్న రంగాలను కలిపే కెరీర్‌ను ఎంచుకున్నారు. చిన్నతనంలో ఒక పుస్తకంలో మహిళా వేలంపాట నిర్వహకురాలు ప్రధాన పాత్రగా ఉండటంతో, ఆమెకు వేలంపాటపై ఆసక్తి పెరిగింది. మల్లికా ఫిలడెల్ఫియాలోని బ్రైన్ మౌర్ కాలేజ్ నుంచి ఆర్ట్ హిస్టరీలో డిగ్రీ పూర్తి చేశారు. ఆమె కేవలం 26 ఏళ్ల వయసులోనే న్యూయార్క్‌లోని క్రిస్టీస్ అనే ప్రఖ్యాత సంస్థలో తొలి భారతీయ మహిళా వేలంపాట నిర్వహకురాలిగా రికార్డు సృష్టించారు. ఇదే ఆమెకు అంతర్జాతీయ వేలం మార్కెట్‌లో గొప్ప గుర్తింపును తెచ్చిపెట్టింది. మల్లికా సాగర్ క్రీడా రంగంలోనూ అనేక కొత్త చరిత్రలు సృష్టించారు. 2021లో ప్రో కబడ్డీ లీగ్ వేలంపాటను నిర్వహించిన తొలి మహిళా ఆక్షనీర్‌గా ఆమె నిలిచారు. ఆ తర్వాత రెండేళ్లకు ఆమెకు తొలిసారిగా మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) వేలం పాట నిర్వహించే బాధ్యత అప్పగించారు. దీంతో పాటు
గత నెలలో జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మెగా ఆక్షన్‌ను కూడా మల్లికానే నిర్వహించారు. ఈ అనుభవం, నైపుణ్యం కారణంగా ఆమెకు ఇప్పుడు ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్‌ను కూడా నిర్వహించే అవకాశం లభించింది. ఫైన్ ఆర్ట్ ప్రపంచం నుంచి వచ్చి, క్రీడా రంగంలో అతిపెద్ద వేలంపాటలను విజయవంతంగా నిర్వహిస్తూ మల్లికా సాగర్ భారత క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

విరాట్ కోహ్లి రికార్డుకే

# ఎసరు పెట్టిన వైభవ్ సూర్యవంశీ..

## ఇంకా కావాల్సింది 196 పరుగులే..



దుబాయ్‌లోని ది సెవెన్స్ స్టేడియంలో జరుగుతున్న అండర్-19 ఆసియా కప్ 2025లో ఇండియా వర్సెస్ మలేషియా మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. వైభవ్ కేవలం 25 బంతుల్లో 5 ఫోర్లు, 3 భారీ సిక్సులతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. దుబాయ్‌లోని ది సెవెన్స్ స్టేడియంలో జరుగుతున్న అండర్-19 ఆసియా కప్ 2025లో ఇండియా వర్సెస్ మలేషియా మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. వైభవ్ కేవలం 25 బంతుల్లో 5 ఫోర్లు, 3 భారీ సిక్సులతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అయితే, దురదృష్టవశాత్తు ఆ తర్వాతి బంతికే అతను అవుట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌తో వైభవ్ సూర్యవంశీ యూత్ వన్డేల్లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ రికార్డుకు అత్యంత చేరువయ్యాడు. వైభవ్ ఇప్పటివరకు ఆడిన 14 యూత్ వన్డేల్లో 782 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కాగా విరాట్ కోహ్లీ 2006 నుంచి 2008 మధ్య 28 మ్యాచుల్లో 46.57 సగటుతో 978 పరుగులు చేశాడు. ఈ ఇద్దరి మధ్య కేవలం 196 పరుగుల తేడా మాత్రమే ఉంది. రాబోయే కొద్ది మ్యాచుల్లోనే వైభవ్ ఈ రికార్డును అధిగమించే అవకాశం ఉంది. యూత్ వన్డేల్లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ ప్రస్తుతం 7వ స్థానంలో ఉన్నాడు. కోహ్లీ కంటే ఎక్కువ పరుగులు చేసిన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లు ప్రస్తుతం సీనియర్ అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. యశస్వి జైస్వాల్ 1386 పరుగులు, శుభ్‌మన్ గిల్ 1149 పరుగులు సాధించారు. అయితే భారత్ తరఫున యూత్ వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు మాత్రం విజయ్ జోల్ పేరిట ఉంది. ఆయన 2012 నుంచి 2014 మధ్యకాలంలో 1404 పరుగులు చేశాడు. అయినప్పటికీ, విజయ్ జోల్‌కు సీనియర్ టీమ్‌లో మాత్రం స్థానం దక్కలేదు. ఇండియా వర్సెస్ మలేషియా అండర్-19 మ్యాచ్ వివరాలు చూస్తే.. మలేషియా టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. భారత జట్టు బ్యాటింగ్‌కు దిగింది. భారత అండర్-19 జట్టు 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. భారత ప్లేయింగ్ XI లో ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్)తో పాటు వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా వంటి ఆటగాళ్లు ఉన్నారు. భారత జట్టు ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు సాధించే దిశగా పయనిస్తోంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైమ్ వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com